# ఖరీఫ్ సీజన్లో వరి పంటకి బీమా గడువు 15తో ముగియనుంది.. ఏవో



గోకవరం ఆగస్టు 14 జిఎస్బి వార్త : గోకవరం మండల రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు ఈ నెల 15తో ముగియనుందనీ మండల వ్యవసాయ శాఖ అధికారిని పి రాజేశ్వరి తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి సాగు రైతులు పంటల బీమాలో నమోదు చేసుకోవటానికి ఇదే చివరి అవకాశం. గడువు లోగా బీమా ప్రీమియం చెల్లిస్తే.. ఈ-పంట నమోదు వివరాలను తర్వాతైనా చేయించుకోవచ్చని వ్యవసాయ శాఖ తెలిపింది. ముందస్తు పంటల బీమాకు ఈ-పంట నమోదు అవసరం లేదని స్పష్టం చేసింది. కేవలం పంట సాగుపై స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించి, గడువులోగా బీమా ప్రీమియం చెల్లిస్తే చాలని పేర్కొంది. ఎల్.నినో పరిస్థితుల్లో ఆర్థిక భరోసా కోసం ప్రతి రైతు పంటల బీమాలో నమోదు కావాలని సూచించారు

# పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేయాలి

### ఓటరు జాబితా పరిశీలకులు కె. మాధవీలత




గోకవరం ఆగస్టు 14 జి ఎస్ బి వార్త ఫ తూర్పు గోదావరి జిల్లాలో -2026 ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి ఏ ఒక్క ఓటు కూడా పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఓటరు జాబితా పరిశీలకులు కె. మాధవీలత సూచించారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్లో జు=ాలు,=ాజు=ాలు, దీూాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నోటీసుల జారీ, విచారణ, క్లెయిమ్లు-అభ్యంతరాల పరిష్కారంలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో నాణ్యత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 3, 2026న ప్రచురించనున్నట్లు వెల్లడించారు.

# ఏలేశ్వరం పట్టణ బిజెపి సంస్థాగత సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు




గోకవరం ఆగస్టు 14 జి ఎస్ బి వార్త : త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ఈరోజు ఏలేశ్వరం మున్సిపాలిటీ సంస్థాగత సమావేశం జరిగింది కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా బిజెపి ఇన్చార్జి ఆకుల శ్రీధర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా పరిశీలకులుగా మాజీ శాసనసభ్యులు మానేపల్లి అయ్యాజీవేమ, రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి బొమ్మల దత్తు విచ్చేసి ఆశావహులను మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు ఎన్డీఏ కూటమిలో భాగంగా అధిష్టానం నిర్ణయం మేరకు ఎన్ని సీట్లకు పోటీ చేయాలి అనేది ఉంటుందని అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం అని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ జిల్లా బిజెపి కార్యదర్శి కోనా వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మల్లికార్జున కార్గేను ఆమానించిన రీతిలో ప్రవర్తించిన బిజెపినాయకుల వైఖరి శోచనీయం

### జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండా శ్రీను



ఈనెల ఎనిమిదో తారీఖున ఉత్తరాఖండ్ రామలీ మైదానంలో జరిగిన ఒక సమావేశంలో పాల్గొని వేదిక పైన ప్రసంగించిన మల్లికార్జున్ ఖర్గే గారిని అవమానించే రీతిలో ప్రవర్తించిన బిజెపి కుల అహంకారాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తరపున తీవ్రంగా ఖండిస్తున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగ ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొండా శ్రీను విషయం ఎనిమిదో తారీకు ఉత్తరాఖండ్ రామ్ లీ మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే గారు ప్రసంగించారు ఆ తరువాత పదో తారీఖున కొంతమంది బిజెపి నాయకులు ఆర్ఎస్ఎస్ నాయకులు ఆ వేదికను పూజలు చేసి శుద్ధి చేశారు దీన్నిబట్టి ఈ భారతదేశంలో కుల వివక్షత ఈ బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లు మతోన్మాదులు పెంచి పోషిస్తున్నారని రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య విలువలు లేని పరిపాలన చేస్తున్నారని ఇది ఒక్క కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జరిగిన అవమానమే కాదని భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క దళితులకు జరుగుతున్న అవమానమని ఇప్పటికైనా బుద్ధి తెలుసుకుని బిజెపి ఆర్ఎస్ఎస్ లో ఉన్న దళితనంతరం తెలుసుకోవాలని వెంటనే బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్యాలు మల్లికార్జున్ ఖర్గే గారికి భారతదేశంలో దళిత జాతికి క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తరపున భారతదేశపు దళిత జాతి తరపున కొండ శ్రీను డిమాండ్ చేశారు

# భక్తులతో కిటకిటలాడుతున్న దేవాలయాలు




అమలాపురం ఆగస్టు 14 ( జి.ఎస్.బి వార్త ) శ్రావణమాసం సందర్భంగా అమలాపురంలో పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి స్థానిక కల్వకొలను వీధిలో వేంచేసి ఉన్న వేపచెట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయం ఉదయం నుంచి అభిషేకాలు పూజలు జరిగాయి అనంతరం అమ్మవారిని పూలమాలలతో అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది అనంతరం రాత్రి వేలాది మంది భక్తులు, ముఖ్యంగా మహిళలు, దీపాలను, ప్రసాదాలు అమ్మవారికి సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్వకులను తాతాజీ, కల్వకొలను బాబు, గంధం శ్రీను, బోనం అప్పారావు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు కావలసిన సౌకర్యాలను అందించడం జరిగింది.

# వెంకన్న నిత్య అన్న ప్రసాద వితరణకు విరాళం



ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) ఆగస్టు 14 : వీరవాసరం వాస్తవ్యులు చెన్ను భుజంగరావు మరియు వారి కుటుంబ సభ్యులు 57000/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.

# అమలాపురంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' సైకిల్ ర్యాలీ



అమలాపురం ఆగస్టు 14 ( జి ఎస్ బి వార్త ) :స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా - ప్రతి ఇంటా జెండా పండుగ' కార్యక్రమంలో భాగంగా భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ రవిరాల, ఎస్పీ రాహుల్ మీనా తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు లి కలెక్టరేట్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ గడియార స్తంభం (క్లాక్ టవర్) వరకు ఉత్సాహభరితంగా సాగింది.ర్యాలీ గడియార స్తంభం వద్దకు చేరుకున్న అనంతరం ఎమ్మెల్యే , కలెక్టర్, ఎస్పీ తదితరులు కలిసి ప్రజలతో దేశభక్తి, ఐక్యత మరియు అభివృద్ధి చెందిన భారత్ (వికసిత్ భారత్) నిర్మాణానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళు మరియు వ్యాపార సముదాయాలపై జాతీయ పతాకాన్ని ఎగరేసి, స్వాతంత్ర్య స్ఫూర్తిని, సమైక్య భారత కీర్తిని దశ దిశలా చాటాలి" అని పిలుపునిచ్చారు. సైకిల్ ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే ఆనందరావు , అమలాపురం మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ తో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యత

### కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం, ఆగస్టు 14( జి ఎస్ బి వార్త) : పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఆయన సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఆగస్టు 14న జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొక్క నాటడం మాత్రమే కాదు.. సంరక్షణ కూడా ముఖ్యం మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు బాటలు వేయడంతో పాటు వాటిని నిరంతరం సంరక్షించి పెంచాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక మొక్కను నాటి, ప్రతిరోజూ నీరు పోసి, సంరక్షిస్తూ పెంచినప్పుడు అది క్రమంగా పెద్ద వృక్షంగా మారి భవిష్యత్ తరాలకు నీడ, స్వచ్ఛమైన గాలి, పర్యావరణ సమతుల్యతను అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా దేశ నిర్మాణం, అభివృద్ధి కూడా ఒక్కరోజులో సాధ్యమయ్యేది కాదని, ప్రతి ఒక్కరి నిరంతర కృషి, బాధ్యత, క్రమశిక్షణ, సమిష్టి భాగస్వామ్యంతోనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని వివరించారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# తొలి వ్రతంలో 6 వందల మంది మహిళా భక్తులు

### ఘనంగా ప్రారంభమైన వరలక్ష్మి వ్రత పూజలు



సామర్లకోట, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : పంచారామ క్షేత్రాల్లో ప్రసిద్ధి చెందిన సామర్లకోట శ్రీ కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో మొదటి శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్ (బాబు) ఆధ్వర్యంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని తొలి శుక్రవారం ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత పూజలను ఏర్పాటు చేశారు. ఈ పూజల్లో సుమారు 600 మంది మహిళలు వ్రత పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ తదితర పండితులు వరలక్ష్మి సామూహిక వ్రత పూజలను భక్తులతో చేయించారు. ఈ పూజలకు అవసరమైన పూజా సామాగ్రి, లక్ష్మీ రూపు, ప్రసాదాన్ని ఉచితంగా అందించారు. ఆలయం మహిళలతో సందడిగా మారింది. మహిళల కోసం శ్రావణ మాసం ప్రతీ శుక్రవారం ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం పూజలను కొనసాగిస్తామని ఈవో నీలకంఠం తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ పూజల్లో ధర్మకర్తల మండలి సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాద్, అలోక్ చంద్ర, తాతపూడి అరుణ్ వంశీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విజన్ ఆసుపత్రి ఉచిత వైద్య పరీక్షలు

పెద్దాపురం, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణంలో పాత పెద్దాపురం నుండి పాత బస్టాండ్ వరకు శుక్రవారం విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సామర్లకోట - పిఠాపురం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత బీపీ షుగర్ పరీక్షలకు విశేష స్పందన లభించింది. "మన ఊరు - మన ప్రాంతం, మన జనం - మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శేషం మహోన్నత్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది పెద్దాపురంలో పలు ప్రాంతాల్లో ఉచిత బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారు. అలాగే సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహోన్నత్ మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది సామర్లకోట పట్టణ, మండల ప్రాంతాల్లో షుగర్, బిపి పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. మన ప్రాంత ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత కల్పిస్తూ ఈ ఏడాది జూన్ 2వ తేదీ నుండి పెద్దాపురం పట్టణ, మండల ప్రాంతాల్లో బీపీ, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తూ, పలు సూచనలను ఇవ్వడమే కాకుండా, రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని పెద్దాపురం పరిసర ప్రాంతాలలోనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని సేవలు అందించారు.



# బీజేపీ విజయానికి కార్యకర్తలంతా కృషి చేయాలి

### జిల్లా ఇన్చార్జి ఆకుల శ్రీధర్ పిలుపు



సామర్లకోట, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలంతా ఐక్యంగా కృషి చెయ్యాలని కాకినాడ జిల్లా ఇంచార్జి ఆకుల శ్రీధర్ పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు డా. గౌరకపూడి చిన్నయ్యదొర గృహానికి శుక్రవారం ఆయన విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో ఉన్న ఆరు మున్సిపాలిటీలలో పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రానున్న ఎన్నికల్లో పార్టీ టికెట్ ఎవరికీ కేటాయించిన పార్టీ కార్యకర్తలు అందరూ కూటమిని కలుపుకుంటూ కష్టపడి అభ్యర్థుల విజయానికి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు చిన్నయ్య దొర జిల్లా ఇన్చార్జ్ ఆకుల శ్రీధర్ ను ఘనంగా సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు దత్తు, సివిల్ సప్లై డైరెక్టర్ వై మాల కొండయ్య, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు, జిల్లా ఎలక్షన్ కమిటీ సభ్యులు రాంబాల వెంకటేశ్వరరావు, దాట్ల సూర్యనారాయణ రాజు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దుర్గా మోహన్ రావు, సామర్లకోట రూరల్ అధ్యక్షులు కంచుమర్తి శ్రీనివాస్, సామర్లకోట పట్టణ అధ్యక్షులు పుప్పాల నాగ గోవింద్, జనరల్ సెక్రెటరీ జానీ మోజేష్, టౌన్ ఎస్సీ ప్రెసిడెంట్ బాల తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి...!

### చేరిక కార్యక్రమంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్




పెద్దాపురం, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెద్దాపురం పట్టణ జనసేన పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణం 2వ వార్డుకు చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ నూతనంగా పార్టీలో చేరిన ప్రజలకు జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీలో సముచిత గుర్తింపు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నూతన సభ్యులు మాట్లాడుతూ జనసేన పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని తెలిపారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదంశెట్టి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఓబులశెట్టి గున్ని, కటారి శ్రీనివాసరావు, తిరుపతి చంద్రముఖి, విజ్జపు రెడ్డి రాంబాబు, వంగలపూడి సతీష్, ధరణికోట యోహాను, పృథ్వీ సురేంద్ర స్వామి, అల్లం కుమార్, పెదిరెడ్ల రామకృష్ణ, పన్నీర్ వెంకటేశ్వర్లు, పాఠంశెట్టి నాగరాఘవ, చిన్ని రాజా, మల్లెరెడ్డి సూరిబాబు, చెన్నం వెంకన్న బాబు, సకూరు కనకారావు, అన్నవరం, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గణిత చదరం తో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..




సామర్లకోట, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ప్రముఖ గణితావదాని తోటకూర సాయిరామకృష్ణ విభిన్న సంఖ్యలతో ఎటు కూడిన 80 వచ్చేలా గణిత చదరం రూపొందించి వినూత్నంగా "ఇండిపెండెన్స్ డే" శుభాకాంక్షలు తెలియ జేశారు. విద్యార్థుల్లో గణితం పై ఆసక్తి కలిగించడానికి ఇటువంటివి ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఆయన ఇపుడు 4౩4 చదరం రూపొందించి, ఏ నిలువ వరుస లోని నాలుగు సంఖ్యల మొత్తమైనా 80 వచ్చేలా, అదే విధంగా ఏ అడ్డు వరుస లోని నాలుగు సంఖ్యల మొత్తమైనా 80 వచ్చేలా, కర్ణముల వెంబడి నాలుగు సంఖ్యల మొత్తమైనా 80 వచ్చేలా, చిన్ని చదరాల్లో నాలుగు సంఖ్యలు మొత్తం 80 వచ్చేలా వాడిన సంఖ్య మరల ఉపయోగించకుండా దీనిని రూపొందించడం విశేషం. ఈ చదరం లో అనేక రకాలుగా నాలుగు సంఖ్యల మొత్తం 80 రావడం మరో విశేషం.

# జగన్మోహిని కేశవ స్వామి మరియు ఉమా కండలేశ్వర స్వామి ఆలయాలకు విరాళం




ఆత్రేయపురం (జి.ఎస్.బి వార్త) ఆగస్టు 14 : కడప వాస్తవ్యులు ఓబిలిఎంగన్నగారి రాకేష్ రెడ్డి శ్రీమతి దీప్తి దంపతులు ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ జగన్మోహిని కేశవ ఉ గోపాల స్వామి వారిని దర్శించుకుని శ్రీస్వామి వారి అన్నదాన పథకము నిమిత్తం రూ.1,00,116/- లు మరియు ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 10,116/.లు వెరసి రూ 1,10,232/-లు విరాళంగా సమర్పించియున్నారు మరియు శ్రీ ఉమాకమండలేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 40,000/-లు విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది.

# 15, 16తేదీల్లో ఫ్యూచర్ కిడ్స్ లో సైన్స్ ఎడ్యు ఫెయిర్

రాజమహేంద్రవరం : ఈనెల 15,16తేదీల్లో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో సైన్స్ ఎడ్యు ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు సంస్థ అధినేత యేలేటి రవిబాబు, డీన్ హరిణి దేవి చెప్పారు. ప్రిన్సిపల్ సైరాభాను, వైస్ ప్రిన్సిపల్ శ్రీవల్లి, దీప్తి తదితరులతో కల్సి మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తమ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నామని, ఇందులో భాగంగా సైన్స్ ఎడ్యు ఫెయిర్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, సైన్స్ ప్రాజెక్టులను రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శిస్తూ నిర్వహించే సైన్స్ ఎడ్యు ఫెయిర్ కి ప్రముఖులను, శాస్త్రవేత్తలను కూడా ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. గతంలో ఇలాంటి సైన్స్ ఎడ్యు ఫెయిర్ పెట్టినపుడు ఆరువేలమంది విద్యార్థులు సందర్శించారని, ఇప్పుడు ఇంకా ఎక్కువమంది వస్తారని భావిస్తున్నామని యేలేటి రవిబాబు, హరిణి దేవి చెప్పారు. అన్ని స్కూల్స్ కి ఆహ్వానాలు పంపిస్తున్నామని తెలిపారు.మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విద్యావిధానం ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఇటీవల విశాఖలో జరిగిన హయ్యర్ ఎడ్యుకేషన్ సదస్సులో కూడా ఇదే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. తాము కూడా ఆదిశగా ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నామని చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు అనేక రంగాలలో ఉన్నాయి స్థాయిలో ఉన్నారని తెలిపారు.

RNI AP BIL14872/2024
వార్త
15-08-2026

# ఘనంగా హర్ ఘర్ తిరంగా




ఆత్రేయపురం (జి.ఎస్.బి వార్త) ఆగస్టు 14 : హర్ ఘర్ తిరంగా ర్యాలీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఆత్రేయపురం గ్రామంలో మహాత్మాగాంధీ కళాశాల నుండి బస్టాండ్ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీను నిర్వహించడమైనది. అదే విధంగా ప్రతి ఇంటిపై గౌరవప్రదంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిపై గౌరవప్రదంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి భావనతో ఘనంగా నిర్వహించాలని తెలియజేసారు. జాతీయ పతాకానికి తగిన గౌరవం ఇవ్వడం ప్రతి భారతీయుని బాధ్యత అని, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, జైహింద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలతో గ్రామంలో దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పారు. భారత జాతీయ పతాక విశిష్టత, దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ సమైక్యతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ కళాశాల కరస్పాండెంట్ శ్రీ పి.ఎస్.రాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి శ్రీ వి.రామ స్వరూప్, మండల విద్యాశాఖాధికారి, శ్రీ పి.వి.ప్రసాదరావు, డిప్యూటి ఎం.పి.డి.ఓ. శ్రీ కె.రమేష్ బాబు, కళాశాల ఉపాధ్యాయులు మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 12న "జాతీయ మెగా లోక్ అధాలత్"




పెద్దాపురం, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : హైకోర్టు, జిల్లా కోర్టు ఆదేశానుసారం సెప్టెంబర్ 12వ తేదీన పెద్దాపురం కోర్టు ఆవరణలో నిర్వహించే "జాతీయ లోక్ అదాలత్" ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి ఎన్ సరస్వతి అన్నారు. శుక్రవారం పెద్దాపురం కోర్టు ఆవరణలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా కోర్టులో పెండింగ్ లో ఉన్న రాజీ చేసుకునేందుకు వీలున్న కేసులను పరిష్కరించుకో వచ్చునాన్నారు. తద్వారా వారి యొక్క సమయం, ధనం వృధా కాకుండా ఉంటుందన్నారు. అలాగే లోక్ ఆధాలత్ లో పరిష్కరించిన కేసులకు పెద్ద కోర్టులకు అప్పీలు చేసుకునే అవకాశం కూడా లేనందున వివాదాల సత్వర పరిష్కారానికి ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలన్నారు. అలాగే భారత స్వతంత్రం దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం జరుగు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దాపురం కోర్ట్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. దీనిలో భాగంగా కోర్ట్ ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చెయ్యాలని న్యాయమూర్తి సరస్వతి కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయులందరూ ఒక్కటిగా ముందుకు సాగాలి..

### -రాజమహేంద్రి మహిళా జూనియర్ డిగ్రీ మరియు పి.జి. కళాశాలఆధ్వర్యంలో 300 అడుగుల జెండాతో 1200 మంది విద్యార్థినిలతో భారీ ర్యాలీ




రాజమహేంద్రవరం ఆగస్టు 14 జి ఎస్ బి వార్త : దేశంలో కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా భారతీయులందరూ ఒక్కటిగా ముందుకు సాగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అవుతుందని రాజమహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ టికె విశ్వేశ్వర రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఇంటింటికి జాతీయ జెండా పేరుతో స్థానిక గోకవరం బస్టాండ్ వద్దనున్న రాజమహేంద్రి జూనియర్, డిగ్రీ, పిజి కళాశాలలకు చెందిన 1200 మంది విద్యార్థినులు 300 అడుగుల భారత జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల వద్ద నుంచి దేవీచౌక్ మీదుగా వెళ్లి గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. అక్కడ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి టి కె విశ్వేశ్వర రెడ్డి, కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపాల్ ఎం కె ఎస్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాగు సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో రాజకీయ పార్టీలు కులం, మతం పేరుతో భారతీయులను విభజించి పాలన సాగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. జాతి సమైఖ్యతకు అందరూ కలిసి మెలిసి ముందుకు సాగాలన్నారు. తమ కళాశాలలకు చెందిన 1200 మంది విద్యార్థినులకు ఎటువంటి బేధాలు లేకుండా జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారన్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని రాజకీయ పార్టీల నాయకులు తమ విధానాలు మార్చుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ సత్య సౌందర్య మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా పేరుతో ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపుతో యువతలో దేశభక్తిని, జాతీయ సమైక్యతను పెంపొందించడానికి ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. భారతీయులందరూ ఉన్నత పౌరులుగా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం కేస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినిలలో దేశభక్తి పెంచడానికి ఈ మూడు రంగుల జాతీయ జెండాతో ఈ కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎంకెఎస్ ప్రసాద్, అధ్యాపక, అధ్యాకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా

ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) ఆగస్టు 14 : ఆత్రేయపురం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణ రాజు (బాబు) ఆధ్వర్యంలో ఉచ్చిలి టీడీపీ పార్టీ కార్యాలయం నుంచి లొల్ల లాకులు వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపిన మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణ రాజు (బాబు).



# భారీగా "హర్ ఘర్ తిరంగ" ర్యాలీ...



సామర్లకోట, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : భారత దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుని సామర్లకోట పురపాలక సంఘం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ని భారీగా శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు, మున్సిపల్, మెప్మా, సచివాలయ సిబ్బందితో ఈ ర్యాలీ చేపట్టారు. జాతీయ జెండాలను చేత పట్టుకుని మున్సిపల్ కార్యాలయం నుండి బళ్ళ మార్కెట్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, గడియార స్తంభం సెంటర్ నుంచి గోలి వారి వీధి మీదుగా తిరిగి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీనీ నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాల తో విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, పలువురు ఉపాధ్యాయులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రావణమాసం పూజలు



అమలాపురం జూలై 14( జి ఎస్ బి వార్త) : శ్రావణమాసం మొదటి శుక్రవారం భక్తులతో కిటకిటలాడి న దేవాలయాలులి అమలాపురంలో సుమారు200 సంవత్సరాల నాటి పురాతన చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం లో ఉదయం నుంచి అమ్మవారికి అభిషే కా ది కార్యక్రమాలు, అనంతరం పుష్పమాల ల తో అమ్మవారిని అలంకరించడం జరిగింది శ్రావణమాసం మొదటి శుక్రవారం సుమారు 200 మంది మహిళలతో కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది కూచిమంచి చారిటబుల్ ట్రస్ట్ మల్లప రాజు , విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భక్తులకు కావలసిన సౌకర్యాలు అందించడం జరిగింది,

# ఐ సీ ఏ ఆర్ సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై శిక్షణ




కాజులూరు (జిఎస్ బి వార్త ) ఆగస్టు 14 : భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ హైదరాబాద్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం తణుకు వాడ గ్రామం లో చిరుధాన్యాలు, ఉత్పాదక వనరుల పంపిణీ పై ఒక రోజు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వ్యవసాయ అధికారి వి అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల స్థానిక ఎస్సీ రైతులకు పవర్ స్ప్రేయర్లు, తార్పాలిన్లు, చిరుధాన్యాల విత్తనాలను మండల వ్యవసాయ అధికారి వి అశోక్ . సీనియర్ శాస్త్రవేత్త డా. నరాల అనురాధ . డా దీపిక కలిసి సంయుక్తంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు (మిల్లెట్స్) ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, రైతులు వీటి సాగును విస్తృతంగా చేపట్టి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు భూసేకకార్యక్రమంలో పాల్గొన్న చిరుధాన్యాల పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు అనురాధ, దీపికలు రైతులకు చిరుధాన్యాల పెంపకం, సాగు పద్దతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి వినియోగం, ఉపయోగాలు, పోషక విలువల గురించి సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి అశోక్ .డా. అనురాధ నారాల, సీనియర్ శాస్త్రవేత్త, డా. సి. దీపిక, శాస్త్రవేత్త ఐసీఏఆర్–భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ, గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హైదరాబాద్ ..ఏఈఓ పి. శ్రీనివాస్ వర్మవ్యవసాయ విస్తరణ అధికార వీఏఏ ఓ. ధనకుమారిగ్రామ వ్యవసాయ సహాయకురాలు రైతులు పాల్గొన్నారు

# స్వామివారి పుష్పాలంకరణ వద్ద సందడి చేసిన ఈఓ, సిబ్బంది



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు – 14 : రత్నగిరిపై శ్రీసత్యదేవుని అనివేటి మండపం వద్ద శుక్రవారం స్వామివారి136వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పుష్పాలంకరణ ప్రత్యేకాకర్షణగా నిలిచింది. దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు, సిబ్బంది పుష్పాలంకరణ వద్ద ఫొటోలు తీసుకుంటూ సందడి చేసారు. స్వామి, అమ్మవారు, పరమేశ్వరుని చిత్రాలను పుష్పాలు, నవధాన్యాలతో అలంకరించారు. వివిధ పండ్లు, కూరగాయలతో తీర్చిదిద్దిన పక్షులు, జంతువుల అలంకరణ భక్తులతోపాటు దేవస్థానం అధికారులను, సిబ్బందిని విశేషంగా ఆకట్టుకుంది.ప్రధాన రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన పుష్పాలంకరణ కూడా భక్తులను ఆకట్టుకుంది.ఈ పుష్పాలంకరణల వద్ద భక్తులు ఫొటోలు తీసుకుంటూ సందడి చేసారు. భక్తులతోపాటు దేవస్థానం అధికారులు,సిబ్బంది కూడా సెల్ ఫోన్ చిత్రాలు తీసుకుంటూ ఆనందోత్సవాలతో గడిపారు. దేవస్థానం ఈఓ చక్రధరరావుతో కలసి ఫొటోలు దిగేందుకు సిబ్బంది పోటీపడ్డారు. ప్రధానాలయ ప్రవేశ ద్వారం వద్ద ఈ పుష్పాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలువగా,ఆలయం వద్ద అధికారులు చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్ల పట్ల భక్తుల నుండి ప్రశంసలు వెల్లువెత్తాయి.

# అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు ఆహ్వానం

### 9 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీ

### 21వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా దరఖాస్తులు చేయాలి

ఐ.పోలవరం: ( ఆగస్ట్14 జియస్ బి వార్త)2026--27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఐ.పోలవరం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో 8 నెలల కాలానికి కాంట్రాక్టు ప్రాతిపదికన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారులు--1, 2 మోర్త దేవిడ్, నక్కా ప్రసాద్ కుమార్ తెలిపారు. అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు 2026 సెప్టెంబర్ 1 నుంచి 2027 ఏప్రిల్ 30 వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. స్కూల్ అసిస్టెంట్‌కు నెలకు రూ.12,500, సెకండరీ గ్రేడ్ టీచర్‌కు నెలకు రూ.10,000 చొప్పున గౌరవ వేతనం చెల్లించనున్నట్లు అధికారులు తెలిపారు.ఐ.పోలవరం మండలంలో ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 9 ఖాళీగా ఉండగా, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు ఖాళీగా లేవని అధికారులు వెల్లడించారు.

ఖాళీల వివరాలు1. జెడ్పీహెచ్ఎస్ భైరవపాలెం -- స్కూల్ అసిస్టెంట్ (బీఎస్) -- 1, జెడ్పీహెచ్ఎస్ జి.వేమవరం -- స్కూల్ అసిస్టెంట్ (హిందీ) --1,జెడ్పీహెచ్ఎస్ జి.వేమవరం -- స్కూల్ అసిస్టెంట్ (పీఎస్) -- 2.జెడ్పీహెచ్ఎస్ జి.వేమవరం -- స్కూల్ అసిస్టెంట్ (బీఎస్) -- 2,జెడ్పీహెచ్ఎస్ ఐ.పోలవరం -- స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) --1, జెడ్పీహెచ్ఎస్ మురమళ్ల స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఎస్) --1 ,జెడ్పీహెచ్ఎస్ కేశనకుర్రుపాలెం -- స్కూల్ అసిస్టెంట్ (బీఎస్) --1 అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 16 నుంచి ఆగస్టు 21, 2026 సాయంత్రం 4 గంటల్లోగా తమ దరఖాస్తులను ఐ.పోలవరం మండల విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు సూచించారు.పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు, వయస్సు, ఇతర నిబంధనల వివరాలను నోటిఫికేషన్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. నోటిఫికేషన్‌ను మండల విద్యాశాఖ కార్యాలయ నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. మండలంలోని అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలవిద్యాశాఖాధికారులు--1, 2 మోర్త దేవిడ్, నక్కా ప్రసాద్ కుమార్ కోరారు.

# వైభవంగా శ్రీసత్యదేవుని వెండి రధసేవ.



అన్నవరం,(జి ఎస్ బి వార్త),ఆగష్టు – 14. : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో 136వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యదేవుడు, అమ్మవారు వెండి రథంపై ఆలయ ప్రాకారం చుట్టూ వైభవంగా ఊరేగారు.శుక్రవారం ఉదయం ఆలయ అర్చకులు శ్రీస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పములతో అలంకరించి వెండిరథంపై ఆశీనులు గావించారు. వేదపండితుల మంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు వెండిరథ ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మహిళా భక్తుల కోలాట నృత్యం నడుమ వెండిరథ ప్రాకార సేవ ఆద్యంతం వైభవంగా సాగింది.కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కామర్సు చిరంజీవి రావు, యరగతపు బాబ్జి, మట్టే సత్యప్రసాద్, ఎంఎస్ రెడ్డి, ప్రధానార్చకులు,వేధపండితులు,దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు,భక్తులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హర్ ఘర్ తీరంగా. సైకిల్ ర్యాలీలో ఉత్సాహంగా నాయకులు.

### మొక్కలు నాట్టిన మండల అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబు రాజు



ఐ. పోలవరం ఆగస్ట్ 14 ( జియస్ బి వార్త).ఐ పోలవరం. ప్రధానమంత్రి పిలుపుమేరకు ప్రతి ఇంటి పై జెండా జాతీయజెండా ఎగరవేయలానే లక్ష్యంతో హర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని ఐ పోలవరం ఎంపీడీవో డి ఎల్ ఎస్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ భారతదేశం ఔన్నత్యంలో భాగమే ప్రతిఇంటిపై జెండా అని పేర్కొన్నారు.అనంతరం తెదేపా మండల పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు మాట్లాడుతూ 80 వ స్వతంత్ర దినోత్సవం పండగలా నిర్వహించుకుని ప్రతిఒక్కరు స్వేచ్ఛగా జీవించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి,రాష్ట్ర ఎస్ సి సెల్ డైరెక్టర్ ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కాకర్లపూడి రాజేష్,నీటిసంఘం అధ్యక్షుడు చిలువూరి సుబ్బరాజు మద్దిరెడ్డి కుమార్, డిప్యూటీ ఎంపిడివో వి రాజేష్, కలిదిండి అక్కిరాజు,బొంతు సత్యప్రసాద్ కూటమి నాయకులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో భారత్ గ్యాస్ సరికొత్త 'జిప్ లైట్' సిలిండర్ ప్రారంభం: 4 గంటల్లోనే డెలివరీ




కాకినాడ సిటీ ఆగస్టు 14 జి ఎస్ బి వార్త : ప్రముఖ చమురు సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వినియోగదారుల సౌకర్యార్థం సరికొత్త విప్లవాత్మక 10 కేజీల 'భారత్ గ్యాస్ జిప్ లైట్' కంపోజిట్ సిలిండర్‌ను మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. కాకినాడ ఆనంద్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో వద్దే నాగేంద్ర బాబు ఏర్పాటు చేసిన ఈ నూతన సిలిండర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా పౌరసరఫరాల అధికారి టి. లక్ష్మీ ప్రసన్న, భారత్ గ్యాస్ ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ మార్కెటింగ్ మేనేజర్ రుచిక తూలి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బుక్ చేసుకున్న వినియోగదారులకు నూతన సిలిండర్లను పంపిణీ చేసి, ప్రచార వాహనాన్ని జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్ఓ లక్ష్మీ ప్రసన్న ,వద్దే నాగేంద్ర బాబు మాట్లాడుతూ సాంప్రదాయ ఇనుప సిలిండర్లతో పోలిస్తే ఇది బరువు తక్కువగా ఉండి, సులభంగా తరలించడానికి వీలుగా ఉంటుందన్నారు. గృహిణులకు బరువు మోసే ఇబ్బందులు లేకుండా అత్యున్నత భద్రతా ప్రమాణాలతో ఈ ఫైబర్ సిలిండర్ రూపొందించబడిందని తెలిపారు. కాకినాడ జిల్లా ప్రజలు, వినియోగదారులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. 'జిప్ లైట్' సిలిండర్ సాధారణ 14.2 కేజీల సిలిండర్‌తో పోలిస్తే ఇది 50 శాతం తక్కువ బరువు ఉంటుంది. దీంతో ఇంట్లో మహిళలు సైతం దీనిని తేలికగా తరలించవచ్చు. ఈ సిలిండర్‌లో గ్యాస్ ఎంత మిగిలి ఉందో బయటి నుంచే సులభంగా చూసుకోవచ్చు. దీనివల్ల గ్యాస్ ఎప్పుడు అయిపోతుందో ముందే తెలుస్తుంది. అధునాతన ఫైబర్ బాడీతో రూపొందించడం వల్ల తుప్పు పట్టే సమస్య ఉండదు, నేలపై మరకలు పడవు.బుక్ చేసుకున్న కేవలం 4 గంటల వ్యవధిలోనే వినియోగదారుల ఇంటి వద్దకే సిలిండర్ డెలివరీ చేయబడుతుంది.ఈ సరికొత్త 'జిప్ లైట్ (FTL)' కనెక్షన్ పొందాలనుకునే వినియోగదారులు తమ సమీప భారత్ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించవచ్చని లేదా Hello BPCL యాప్ ద్వారా సులభంగా బుకింగ్ చేసుకోవచ్చని మార్కెటింగ్ మేనేజర్ రుచిక తూలి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ఎల్పీజీ సేల్స్ ఆఫీసర్ పి.ఎ. శ్రీ బాలు, భారత్ గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, సిబ్బంది, ఏలేశ్వరం భారత్ గ్యాస్ శ్రీనివాస్ ,డెలివరీ బాయ్స్ మరియు వినియోగదారులు పాల్గొన్నారు.

# కాకినాడను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం




కాకినాడ సిటీ ఆగస్టు 14 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరాన్ని పచ్చదనంతో నింపి గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ పాల్గొని మొక్కలు నాటారు. నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. నగరంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొక్కల వల్ల పచ్చదనం పెరగడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుబాటులోకి వస్తుందని, తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సాధారణ మొక్కలతో పాటు ఔషధ మొక్కలను కూడా పెంచుతున్నామని చెప్పారు. నాటిన మొక్కలను పశువులు తినకుండా పశువుల యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. మొక్కల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలను కాపాడాలని కోరారు. నగరాన్ని పచ్చగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ ఏ.డి. శ్రీనివాసరావు, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ స్పోర్ట్స్ అకాడమీని మరింత అభివృద్ధి చేస్తాం

### రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు




కాకినాడ సిటీ ఆగస్టు 14 జి ఎస్ బి వార్త : స్టేట్ స్పోర్ట్స్ అకాడమీగా ఎంపికైన కాకినాడ స్పోర్ట్స్ అకాడమీని మరింత అభివృద్ధి చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అవసరమైన సహకారం అందిస్తామని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలిపారు. శుక్రవారం కాకినాడ స్పోర్ట్స్ అకాడమీని సందర్శించిన ఆయన హాకీ, కోకో, జిమ్నాస్టిక్స్, వెయిట్ లిఫ్టింగ్ విభాగాల క్రీడాకారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాడమీలో అందుతున్న సౌకర్యాలు, శిక్షణ విధానం, క్రీడాకారులకు ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. కాకినాడ అకాడమీ నుంచి హాకీ, కోకో, జిమ్నాస్టిక్స్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో జాతీయ స్థాయి నుంచి ఒలింపిక్స్ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తామని సానా సతీష్ బాబు పేర్కొన్నారు. క్రీడాకారులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్రీడలతో పాటు విద్యలోనూ విద్యార్థులు రాణించేలా అకాడమీలోనే ట్యూటర్‌ను ఏర్పాటు చేసి వారికి విద్యాబోధన అందించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, అవసరమైన సౌకర్యాలు కల్పించి కాకినాడను క్రీడా ప్రతిభకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో సతీష్, హాకీ కోచ్ రాంబాబు, జిమ్నాస్టిక్స్ కోచ్ సురేష్, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ రమేష్ బాబు, కోకో కోచ్ కేఎల్ పాపారావు, హాకీ అసోసియేషన్ సభ్యుడు రవిరాజ్, జిల్లా కోచ్ నాగేంద్ర కుమార్, క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కలటం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో పోలీస్ శాఖ, విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ







కాకినాడ సిటీ ఆగస్టు 14 జి ఎస్ బి వార్త : 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాకినాడ నగరం దేశభక్తి భావనతో మురిసిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం పోలీస్ శాఖ, ఎన్సీసీ (NCC) మరియు వివిధ విద్యా సంస్థల ఉమ్మడి ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో సరదాగా ముచ్చటించిన ఆయన, ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచే జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ విద్యాసంస్థల విద్యార్థులు, ఎన్సీసీ క్యాడెట్లు ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంత కీలకమైనదో చాటిచెప్పారు. జాతీయ జండా పట్ల గౌరవాన్ని, అనుబంధాన్ని చాటడంతో పాటు దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే బాధ్యతను గుర్తు చేయడమే ఈ ర్యాలీ లక్ష్యమని పోలీస్ అధికారులు తెలిపారు. ' 75వ స్వాతంత్ర్య దినోత్సవం నుంచి ప్రారంభమైన ఈ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో సాగుతోందని, ఈ ఏడాది ఈ ర్యాలీని 'వందేమాతరం' స్ఫూర్తికి అంకితం చేసినట్లు పేర్కొన్నారు. కాకినాడ ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ఒక రోజు ముందే స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాకినాడలో జరగబోయే ప్రధాన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై, పరేడ్ మర్యాదలు స్వీకరిస్తారని వెల్లడించారు.?ర్యాలీ ముగింపు సందర్భంగా జిల్లా అధికారులు కాకినాడ వాసులందరికీ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

### శాసనసభ్యులు వనమాడి కొండబాబు




కాకినాడ సిటీ ఆగస్టు 14 జి ఎస్ బి వార్త : ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే ప్రజా దర్బార్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయం, జగన్నాథపురం నందు శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే ప్రజా దర్బార్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందేలా అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయంతో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సకాలంలో పరిష్కారం చూపుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# హైటెన్షన్ వైర్లు తగిలి దంపతుల మృతి





గోకవరం ఆగస్టు 14 జీఎస్బి వార్త : ఇటికాయలపల్లెకు చెందిన సింహాచలం, వెంకటరమణ దంపతులు కనకదుర్గ నగర్ వద్ద వాచ్మెన్లుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. గురువారం వాటరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయారు. ఈక్రమంలో హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందారు. మృతురాలి తమ్ముడు హరికృష్ణ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు జ× పవన్ కిషోర్ తెలిపారు.

# అరిగెల గోపాలరావుకు ద్వితీయ స్థానం

### నియోజకవర్గ స్థాయిలో 44,807.5 పాయింట్లు



ఐ.పోలవరం: ఆగస్ట్ 14 ( జియస్ బి వార్త) తెలుగుదేశం పార్టీ ఆదేశాలు, సమాచారంతో పాటు సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను 'మై టీడీపీ' యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్న ఐ.పోలవరం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త అరిగెల గోపాలరావు నియోజకవర్గ స్థాయిలో 44,807.5 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు మండల పార్టీ అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబురాజు తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రయోజనాల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే విధంగా 'మై టీడీపీ' యాప్‌ను వినియోగిస్తూ అరిగెల గోపాలరావు నిబద్ధతతో పనిచేస్తున్నారని సూరిబాబురాజు పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. పార్టీకి నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సూరిబాబురాజు అన్నారు.

# ఆగస్టు 17 చలో విజయవాడ జయప్రదం చేయండి

### పోస్టర్ ఆవిష్కరించిన ఏపీ ఎం ఎస్ ఆర్ యు

### సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ పటిష్టంగా అమలు చేయాలి




కాకినాడ సిటీ ఆగస్టు 14 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకట్రావు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ అనేటువంటిది మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి ఒక ప్రత్యేకమైన చట్టమని దీనిని రద్దు చేయడం చాలా దుర్మార్గమని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడంతో కార్మికులను బానిసలుగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని అయినా కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ రద్దు చేయకుండా మొండిగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మందుల రంగ పరిశ్రమలలో తాత్కాలిక పని అనేటువంటిది ఉండదని ఈ రంగంలో కూడా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తీసుకువచ్చి కార్మికులను పరిమితి కాలానికే పని చేయించుకుని తర్వాత ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని ఈ ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలి. మెడికల్ రిప్రజెంటేటివ్స్ పైన యాజమాన్యాలు విపరీతమైన పని ఒత్తిడిని తీసుకువస్తున్నావని అన్ని యాజమాన్యాలు కార్మికులపై పని ఒత్తిడిని తగ్గించాలని కోరారు. కొన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెడికల్ రిప్రజెంటేటివ్స్ వెళ్లి మందులను ప్రమోట్ చేయాలని చెప్పే సందర్భంలో హాస్పిటల్స్ కి రానివ్వకుండా నిలుపుదల చేస్తున్నారని దీనిని తక్షణమే ఆపి రిప్రజెంటేటివ్స్ హాస్పిటల్స్ లోకి వెళ్లే విధంగా అనుమతి ఇవ్వాలని కోరారు. ఆగస్టు 17వ తేదీన మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ సమస్యల పరిష్కారానికి చలో విజయవాడ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, అప్పారావు, రామకృష్ణ, వెంకటేష్, నరేష్, నిశాంత్, పాత్రుడు, దీక్షితులు సిఐటియు నగర నాయకులు మలకా వెంకటరమణ, పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై వైభవంగా "136వ సత్యవిదియ ఆవిర్భావ వేడుకలు"



అన్నవరం,(జి ఎస్ బి వార్త),ఆగష్టు - 14 : రత్నగిరివాసుడైన హరిహర హిరణ్యగర్భ త్రిమూర్త్యాత్మక స్వరూపుడు అన్నవరం శ్రీసత్యదేవుడు రత్నగిరిపై వెలసి 136 సంవత్సరాల శుభ సందర్భంగా "సత్యవిదియ ఆవిర్భావ వేడుకలు" శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున 2 గంటల నుండి ప్రధానాలయంలో సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవారు, పరమేశ్వరుల మూలవిరాట్ కు వేధ పండితుల ఆద్వర్యంలో అర్చకులు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. శ్రావణ శుద్ద విదియ శుక్రవారము రోజున "సత్యవిదియ" ఆవిర్భావ దినోత్సవ (జయంతి) పర్వదినాన్ని గొప్ప విశేషంగా పండితులు పరిగణిస్తారు. వేకువజాము నుండీ శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకవార పంచామృత అభిషేకములు, మరియు "మఖా"నక్షత్ర అభిషేకములు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి, అమ్మవారిని నూతన పట్టు వస్త్రాలు, వజ్ర, వైడుర్యాలతో కూడిన బంగారు ఆభరణములతో ప్రత్యేకాలంకరణ గావించారు. అనివేటి మండపంలో ఏర్పాటు చేసిన పుష్పవేధికపై గల సింహాసనంపై స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు ఆశీనులు గావించి, ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, వేధ పారాయణ, జపములు, పారాయణలు, నవగ్రహ, మూల మంత్ర జపములు, హోమములు నిర్వహించారు.

సత్యదేవునికి ఆయుష్యహోమం సత్యదేవుని జన్మనక్షత్రమైన "మఖా" నక్షత్రం సందర్భంగా దేవస్థానం వైధిక కమిటీ ఆద్వర్యంలో ఉదయం 9 గంటలకు ఆయుష్య హోమం ప్రాంభించారు. హోమ గుండం వద్ద విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 11 గంటలకు పూర్ణాహుతితో ఆయుష్య హోమం కార్యక్రమాన్ని సంపూర్ణం గావించారు. ప్రత్యేక పూజలు, ఆయుష్య హోమం పూర్ణాహుతి కార్యక్రమాలలో ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు, చైర్మన్ ఐవి రోహిత్, పాలకమండలి సభ్యులు మట్టే సత్యప్రసాద్, ఎం ఎస్ రెడ్డి, కామర్సు చిరంజీవి రావు, యరగతపు బాబ్జి, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు. 136 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారి ప్రధానాలయాన్ని, యంత్రాలయం, అనివేటి మండపం, తూర్పు రాజగోపురాన్ని ప్రత్యేక పుష్పాలతో రమణీయంగా తీర్చిదిద్దారు. అనివేటి మండపం ఎంట్రన్స్ వద్ద వివిధ పరిమళ పుష్పాలు, నవధాన్యాలతో సత్యదేవుడు, అమ్మవారు, పరమేశ్వరుని చిత్రాలను, అనేక రకాల కూరగాయలు, పండ్లతో తీర్చిదిద్దిన జంతువులు, పక్షుల అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈ ప్రత్యేక అలంకరణల వద్ద భక్తులు, దేవస్థానం సిబ్బంది ఫొటోలు దిగేందుకు పోటీపడ్డారు. ఈక్రమంలో తోపులాటలు జరుగకుండా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసారు. స్వామివారిని దర్శించిన అశేష భక్తజనం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్యదవుని దర్శించుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండీ అశేష భక్తజనం రత్నగిరికి తరలి రావడంతో అధిక రద్దీ నెలకొంది. వేలాది భక్తులు స్వామివారి వ్రతాలు ఆచరించారు. భక్తులందరికీ దర్శణాలు, వ్రతాలు త్వరితగతిన జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు, ఏర్పాట్లు చేపట్టారు. భక్తులు, గ్రామస్థులకు స్వామివారి అన్న ప్రసాద పధకం ద్వారా వివిధ పిండివంటలతో విందు భోజనం ఏర్పాటు చేసారు. గ్రామంలో వెండి గరుధ వాహనంపై ఊరేగిన సత్యదేవుడు శుక్రవారం రాత్రి వెండి గరుధ వాహనంపై స్వామి, అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. గ్రామంలో ప్రధాన రహధారి గూండా ఈ వేడుక సాగింది. గ్రామస్థులు గరుధ వాహనంపై ఆశీనులైన స్వామి, అమ్మవారిని దర్శించుటకు రోడ్లకిరువైపులా బారులు తీరారు. రత్నగిరిపైగల కళా వేధిక నందు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. స్వామివారి జయంతోత్సవంతో కొండపైన, గ్రామంలోను పండుగ వాతావరణం నెలకొంది.

# పిఠాపురం పాదగాయక్షేత్రాన్ని సందర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ సతీమణి అన్నా కొణిదెల




పిఠాపురం (జిఎస్ బి వార్త) : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల శుక్రవారం పిఠాపురం శ్రీ పాదగయా క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఉ ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ సాదరంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు పాద గయా క్షేత్ర విశిష్టతను వారికి వివరించారు. అనంతరం ఈవో వారిని శ్రీ స్వామివారి శేషవస్త్రములతో సత్కరించి, చిత్రపటాలు, ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.వడ్డి ఫణి కుమార్, అర్చకులు, దేవస్థానం సూపరింటెండెంట్ బొల్లం వీరభద్రరావు, రెడ్నం ప్రసాద్, పి.సత్తిరాజు, కొప్పిశెట్టి దత్తాత్రేయ, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తి హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టు



కాకినాడ సిటీ ఆగస్ట్ 14 జి ఎస్ బి వార్త కాకినాడ నగరంలో ఓ వ్యక్తి హత్యకు కారణమైన ఇద్దరు ట్రాన్స్ జెండర్లను కాకినాడ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను త్రీటౌన్ సిఐ కెవిఎస్ సత్యనారాయణ వెల్లడించారు. కాకినాడ 3 టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల జ్యోతుల కాలనీ తోటమ్మవారి వీధిలో ఈ నెల 3వ తేదీన జరిగిన వ్యక్తి హత్యలో ఇద్దరు ముద్దాయిలు(ట్రాన్స్ జెండర్లు) అరెస్ట్ చేసినట్లు 3వ పట్టణ సిఐ కెవిఎస్ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం త్రీ టౌన్ శాంతి భద్రతల పోలీసు స్టేషన్లో ఆయన మీడియాతో వివరాలు వెల్లడించారు. స్థానిక జ్యోతుల కాలనీ తోటమ్మవారి వీధిలో కర్నూలు జిల్లా కల్లూరు గ్రామానికి చెందిన ఇద్దరు ట్రాన్స్ జెండర్లు సాయిపోగు కిరణ్మయి (జెస్సీ), రెడ్డిపోగు అజయ్ కుమార్ (పప్పీ) కలసి తన బాబాయి అయిన రాజు శివ అనే వ్యక్తిని తీవ్రంగా కొట్టారని, గాయాలతో పడిఉన్న అతన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చినామని అతని పరిస్తితి విషమంగా ఉందని అతన్ని కొట్టిన జెస్సీ, పప్పీలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని రాజు రాజేష్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారని సిఐ చెప్పారు. కేసు విచారణ జరుగుతుండగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజు పరిస్థితి విషమించి 6వ తేదీన మరణించడంతో దానిని హత్య కేసుగా నమోదు చేసి మరణానికి కారణమైన ముద్దాయిలను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేశామని తెలిపారు. గురువారం సాయంత్రం పోర్ట్ రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతుండగా పట్టుకున్నట్లు సిఐ చెప్పారు. ముద్దాయిలు జెస్సీ, పప్పీలను కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ముద్దాయిలు కొంత కాలం క్రితం ట్రాన్స్ జెండర్లుగా మారి వారి వృతిలో భాగంగా కాకినాడ సిటీ పరిసర ప్రాంతాలలో షాపుల వద్ద డబ్బులు తీసుకుంటూ, భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. మృతుడు రాజు శివ అనే (41) నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో బాత్రూమ్లు శుభ్రం చేసుకుంటూ జీవించేవాడన్నారు. రాజు శివకు ఇంకా వివాహం కాలేదని, అతను అప్పుడప్పుడూ ముద్దాయిలతో కలసి భిక్షాటనకి కూడా వెళ్ళేవాడన్నారు. ఇదే క్రమంలో ఈ నెల 3వ తేదీన డబ్బుల విషయమై మృతునికి, ముద్దాయిలకు జరిగిన గొడవలలో ట్రాన్స్ జెండర్లు ఇద్దరు కలసి రాజు శివను ఇష్టానుసారంగా కాళ్లతో వృషణాలపై తన్నడం, చేతులతోనూ, కర్రతోను, సిమ్మెంటు రాయితోను దవడపై తీవ్రంగా కొట్టడం వలన తీవ్ర రక్తస్రావం జరిగి మరణించినట్లు విచారణలో తేలిందన్నారు. ముద్దాయిలను పట్టుకున్న త్రీ టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్ ఎస్సై ఎం సాగర్ బాబు, హెడ్ కానిస్టేబుల్స్ సి పాలు, ఎ సతీష్, కానిస్టేబుల్స్ టి మురళీరాజు, కే శ్రీనివాస్ దర్యాప్తులో పాల్గొన్న క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ అభినందించినట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

# అభివృద్ధి ప్రగతిపై మండల సమావేశంలో సమీక్ష...



పెద్దాపురం, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశము ఎంపిపి పేంకె సత్యవతి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఎంపీడీఓ కెవి సూర్యనారాయణ ఆధ్వర్యములో జరిగిన సమావేశంలో ప్రధానంగా మండల పరిధిలోని పలు శాఖల ప్రగతిపై సమీక్ష జరిగింది. తొలుత వ్యవసాయ శాఖకు సంబంధించి మండల వ్యవసాయ శాఖ అధికారి కె సంజయ్ కుమార్ మాట్లాడుతూ 9,230 ఎకరములలో వరి నాట్లు వేయుట జరిగినదని రైతు సేవా కేంద్రముల ద్వారా ఎరువులు సరఫరా చేస్తున్నామని, మండలంలోని రైతులు సుమారుగా 15వేలు ఎకరములలో పంటల భీమా చెల్లించినారని తెలిపారు. తహసిల్దార్ పి శ్రీనివాసు మాట్లాడుతూ స్వర్ణ గ్రామముల ద్వారా రైతులకు పాస్ బుక్ లు వివిధ రకముల సర్టిఫికెట్స్ ఇస్తున్నామని, దానిలో మండలములో 54 రేషన్ షాపుల ద్వారా 39,895 కార్డుదారులకు రేషన్ సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. మండల విద్యాశాఖాధికారి ఈ ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ మండలములో 72 పాఠశాలలు ఉన్నాయన్నారు. వాటిలో 7,315 మంది విద్యార్థులు చదువుతున్నారని, గత సంవత్సరము కంటే ఈ సంవత్సరము 450 మంది విద్యార్థులు ఎక్కువగా పాఠశాలలో చేరియున్నారన్నారు. మండలములో 18,055 పిల్లలకు 12,600 మంది తల్లుల ఖాతాలలో తల్లికి వందనం పథకం క్రింద ఒక్కొక్కరికి రూ.13000 చొప్పున మండలములో మొత్తం రూ.23.47 కోట్లు మొత్తం జమ చేయుట జరిగినదన్నారు. అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వై. వాణి మాట్లాడుతూ మండలములోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లోని విద్యార్థులకు కాకినాడ జిల్లా కలెక్టర్ సిఎస్ఆర్ నిధులతో ఒక ఇన్వెంటర్, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు, విద్యార్థులకు పరుపులు, దిండులు, దోమ తెరలు, ట్యూబ్ లైట్ లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయుటు జరిగినదన్నారు. ఈ సమావేశములో ఇంకా పలు శాఖలకు సంబంధించి కె సత్య శైలజ, హార్టికల్చర్ డిపార్ట్మెంట్, డాక్టర్ కె.రాకేష్ వెటర్నరీ డిపార్ట్మెంట్, డిప్యూటీ ఎంపీడీవో (పి.ఆర్) ఇంచార్జ్ వై శ్రీహరి, మెడికల్ ఆఫీసర్ బి.చంద్ర కిరణ్ బాబు, హౌసింగ్ ఎఇ ఏప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ నుండి సి హెచ్ మోహనరావు, ఏపీఓ సుధీర్, ఏపీఎం సూర్యనారాయణలు వివరించారు. ఈ సమావేశంలో అన్ని శాఖలు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ మూవీ రివ్యూ

నటీనటులు: సూర్య – మామిత బైజు – రాధిక శరత్ కుమార్ – రవీనా టాండన్ – సునీల్ రెడ్డి – హర్ష చెముడు – కాళి వెంకట్ – హైపర్ ఆది తదితరులు సంగీతం: జి.వి.ప్రకాష్ కుమార్ ఛాయాగ్రహణం: నిమిష్ రవి నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ – సాయి సౌజన్య రచన – దర్శకత్వం: వెంకీ అట్లూరి తెలుగులో మంచి ఫాలోయింగ్ ఉన్న తమిళ స్టార్ సూర్య.. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి – తెలుగు నిర్మాత నాగవంశీలతో చేసిన తమిళ చిత్రం ‘విశ్వనాథ్ అండ్ సన్స్’. ఈ రోజే తమిళంతో పాటు తెలుగులోనూ ఒకేసారి విడుదలైన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.

కథ: సంజయ్ విశ్వనాథ్ ( సూర్య) పెద్ద బిజినెస్ మ్యాన్. అతను ఒలింపిక్స్ లో స్వర్ణ పతకం సాధించిన షూటర్ కూడా. చిన్నతనంలో ఎదురైన ఓ అనుభవం వల్ల అతను పెళ్లి చేసుకోకూడదని నిర్ణయించుకుంటాడు. ఐతే తన కుటుంబానికి వారసుడు కావాలన్న తల్లి కోరికను నెరవేర్చడం కోసం అతను సరోగసీ ద్వారా ఒక కొడుక్కి తండ్రి అవుతాడు. ఐతే కొంత కాలానికి ఆ పిల్లాడు అరుదైన జబ్బు బారిన పడతాడు. బోన్ మారో ట్రాన్స్ప్లంట్ చేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఈ పిల్లాడిని కాపాడేందుకు సంజయ్ కుటుంబంలోకి వచ్చిన మ్యాడీ (మామిత బైజు)కి ఇక్కడ ఎదురైన అనుభవాలేంటి.. సంజయ్ తో ఆమెకు ఏర్పడిన బంధం ఎలాంటి పరిణామాలకు దారి తీసింది అన్నది మిగతా కథ. కథనం – విశ్లేషణ: ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ సినిమా మొదలైనపుడు సూర్య–మామిత బైజు కాంబినేషన్ అనగానే.. ఇదేదో ‘భగవంత్ కేసరి’ టైపు సినిమా అయ్యుండొచ్చని.. మామితకు ఫాదర్ ఫిగర్ లాంటి పాత్రలో సూర్య కనిపిస్తాడేమో అనుకున్నారు చాలామంది. కానీ టీజర్లో సూర్యకు జోడీగానే మామిత నటించిందని.. ఇది వయసు అంతరం ఉన్న ఇద్దరి మధ్య ప్రేమాయణం నేపథ్యంలో నడిచే కథ అని తెలిసినపుడు అందరూ ఆశ్చర్యపోయారు. వెంకీ అట్లూరి ఎంచుకున్న ఈ పాయింట్ ఒక స్టార్ హీరో సినిమాల్లో ఊహించలేనిది. ఐతే ఇక్కడి వరకు కొత్తదనం చూపించిన వెంకీ.. మిగతా సినిమాలో చూపించింది సగటు ప్రేమకథ.. ఫ్యామిలీ డ్రామానే. అయినా రెండున్నర గంటలకు పైగా నిడివిలో పెద్దగా బోర్ కొట్టకుండా ఆసక్తికర కథనంతో సినిమాను నడిపించాడు. తెలిసిన సీన్లనే అందంగా తెరపై ప్రెజెంట్ చేయడం ద్వారా అతను ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ను ఎంగేజింగ్ గా మార్చాడు. మధ్యలో కొంత నెమ్మదించినా.. రొటీన్ అనిపించినా.. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కడం వల్ల.. కుటుంబ ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. యువ ప్రేక్షకులకు ఇది జస్ట్ ఓకే అనిపిస్తుంది. ‘విశ్వనాథ్ అండ్ సన్స్’లో మూల కథ కొంచెం కొత్తగా అనిపిస్తుంది కానీ.. ఇందులోని ఉపకథలన్నీ ఎన్నో సినిమాల్లో చూసేవే. ముఖ్యంగా హీరో తన సవతి సోదరి పెళ్లికి వెళ్లి అక్కడ అంతా సెటిల్ చేసేసే సీన్లు లెక్కలేనన్ని సార్లు చూసి ఉంటాం. కానీ తెలిసిన సీన్లనే ఒక పాజిటివ్ ఫీల్ కలిగేలా.. ఎక్కువ నాటకీయత లేకుండా నీట్ గా తీయడం ద్వారా వెంకీ అట్లూరి మార్కులు కొట్టేశాడు. కథ తొలి అరగంట కొంచెం కొత్తగా సాగుతూ.. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతుంది. మేకర్స్ చెప్పినట్లే హీరో నేపథ్యం అంతా ‘గజిని’ సినిమాలో సంజయ్ రామస్వామిని పాత్రను గుర్తుకు తెస్తుంది. మామిత బైజుకు వంద శాతం నప్పే అల్లరి పిల్ల పాత్రనే క్రియేట్ చేసి దానికో చిన్న ట్విస్ట్ ఇచ్చి ఆ పాత్రనూ ఇంట్రెస్టింగ్ గా మార్చాడు దర్శకుడు. లీడ్ క్యారెక్టర్స్ రెండూ వేటికవే ప్రత్యేకంగా ఉండడంతో ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ ఆరంభంలోనే ప్రేక్షకులను కథలో ఇన్వాల్వ్ చేస్తుంది. ఐతే ప్రధాన పాత్రలు పరిచయం అయ్యాక ఈ కథ ఎలా సాగబోతోందన్నది ప్రేక్షకులకు ముందే ఒక ఐడియా వచ్చేస్తుంది. రాధిక చేసిన హీరో తల్లి పాత్రను సైతం ఎంటర్టైనింగ్ గా తీర్చిదిద్దడం.. మరోవైపు మామిత చేసే అల్లరితో ప్రథమార్ధం మంచి వేగంతో నడుస్తుంది. సూర్య కనిపించిన ప్రతిసారీ మెస్మరైజింగ్ స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆకట్టుకుంటాడు. హీరో హీరోయిన్ల ఏజ్ గ్యాప్ లవ్ స్టోరీ ఆడ్ గా అనిపించకుండా దాన్ని చాలా మెచ్యూర్డ్ గా తీర్చిదిద్దాడు దర్శకుడు. విశ్వనాథ్ అండ్ సన్స్ ఫస్టాఫ్ యూత్ మెచ్చే కొత్తదనం.. వినోదాన్ని అందించడంతో పాటు.. కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలతో పర్ఫెక్ట్ బ్లెండ్ అనిపిస్తుంది. హీరో ఒక టీవీ షోలో ఒక తండ్రి గొప్పదనాన్ని చాటిచెప్పే క్రమంలో వచ్చే ఒక ఎపిసోడ్ ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ మున్ముందు ఎలాంటి ఫీలింగ్ ఇవ్వబోతోందనడానికి ఒక సంకేతంలా అనిపిస్తుంది. హీరో పాత్ర ఔన్నత్యాన్ని చాటే ఎపిసోడ్ ఇది. కానీ అలాంటి ఎపిసోడ్లు సినిమాలో ఇంకో మూణ్నాలుగు పడ్డాయి. కానీ అవి ఒక.దశ దాటాక ఓవర్ డోస్ అయిన ఫీలింగ్ కలుగుతుంది. ఊటీలో వచ్చే పెళ్లి ఎపిసోడ్ దగ్గర్నుంచి సినిమా ఒక టెంప్లేట్లో సాగిపోతుంది. హీరోయిన్ ప్రేమను హీరో తిరస్కరించాక ఈ కథ ఎలా సాగుతుందో అనే క్యూరియాసిటి ఏర్పడగా.. ఆ ట్రాక్ ఒక దశ




తర్వాత పక్కకు వెళ్ళిపోయి హీరో తన చెల్లి పెళ్ళిలో తలెత్తిన సమస్యలను పరిష్కరించే క్రమంలో రొటీన్ బాట పడుతుంది. సమస్యలు సృష్టించిన రౌడీని కొట్టడం.. కుటుంబ సభ్యుల్ని కలపడం.. ఇలాంటి సీన్లు ఎన్నో సినిమాల్లో చూసినవే. మామిత క్యారెక్టర్ని పూర్తిగా పక్కన పడేయడం నిరాశ పరుస్తుంది. ముగింపులో మాత్రం మళ్ళీ ఆ పాత్రను బాగా వాడుకున్నారు. సూర్య – మామిత పతాక సన్నివేశాలను నిలబెట్టారు. ఆఖర్లో భావోద్వేగాలను.. వినోదాన్ని మేళవించిన తీరు ఆకట్టుకుంటుంది. మొత్తంగా ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ తో కుటుంబ ప్రేక్షకులను మెప్పించేలా సాగుతుంది. యువ ప్రేక్షకులకు ఈ స్లో ఫ్యామిలీ డ్రామా కొంచెం మిక్స్డ్ ఫీలింగ్ ఇవ్వొచ్చు. నటీనటులు: వేసవిలో వీరభద్రుడిగా హాట్ హాట్ మాస్ ఎంటర్టైన్మెంట్ ఇచ్చిన సూర్య.. ఇప్పుడు వర్షా కాలంలో సీజన్ కు తగ్గట్లే కూల్ పెర్ఫామెన్స్ ఇచ్చి మెప్పించాడు. పాత్రకు తగ్గట్లు ఎలా అడాప్ట్ చేసుకుంటాడో ఆయన మరోసారి చూపించాడు. వయసుకు తగ్గట్లు పరిణతితో.. క్యారెక్టర్ని అనుసరించి సటిల్ గా నటించాడు సూర్య. కొన్ని సన్నివేశాల్లో కళ్లతో సూర్య పలికించిన హావభావాలు అమితంగా ఆకట్టుకుంటాయి. తెలుగు డైలాగుల మీద సూర్య పెట్టిన శ్రద్ధ కూడా మెప్పిస్తుంది. మ్యాడీ పాత్రలో మామిత బైజు కూడా చక్కగా నటించింది. ఆమెకిది టైలర్ మేడ్ క్యారెక్టర్ అని చెప్పొచ్చు. అల్లరి సన్నివేశాల్లో సరదాగా నటించడంతో పాటు సీరియస్ సీన్లలో కూడా ఆమె ఆకట్టుకుంది. రాధిక శరత్ కుమార్ తల్లి పాత్రకు నిండుదనం తీసుకొచ్చారు. కథలో సూర్య. మామితలతో సమానంగా ఆమెది కీలక పాత్ర. తల్లి క్యారెక్టర్ కదా అని ఎక్కువ సెంటిమెంట్ దట్టించకుండా సరదాగా ఆ పాత్రను తీర్చిదిద్దడంతో ఆమె కూడా అందుకు తగ్గట్లే చలాకీగా నటించారు. రవీనా టాండన్ పాత్ర కూడా కథలో కీలకమే. ఆమె కూడా బాగా చేసింది. సునీల్ రెడ్డి వినోదాన్ని పంచాడు. మిగతా ఆర్టిస్టులంతా ఓకే. సాంకేతిక వర్గం: ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ కు సాంకేతిక హంగులన్నీ బాగా కుదిరాయి. జి.వి.ప్రకాష్ కుమార్ పాటల కంటే నేపథ్య సంగీతంతో ఎక్కువ ఆకట్టుకున్నాడు. ప్లెజంట్ గా సాగే స్కోర్ సన్నివేశాల్లో ఫీల్ పెంచింది. నిమిష్ రవి విజువల్స్ చాలా బాగున్నాయి. సితార వారి ప్రొడక్షన్ వాల్యూస్ కి ఢోకా లేదు. సినిమా చాలా రిచ్ గా తీశారు. వెంకీ అట్లూరి రచయితగా.. దర్శకుడిగా మెప్పించాడు. ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ మీద అతను సినిమాను నడిపించాడు. అతను ప్లెజెంట్ మూమెంట్స్ చుట్టూ కథాకథనాలను అల్లుకున్న తీరు.. వాటిని తెరపై ప్రెజెంట్ చేసిన వైనం బాగుంది. అతను డైలాగ్ రైటర్ గానూ ఆకట్టుకున్నాడు. “మనుషులు విడిపోయేది గొడవల వల్ల కాదు.. ఆ గొడవల తర్వాత ఎలా మాట్లాడాలో తెలియక” లాంటి హృద్యమైన సంభాషణలతో పాటు యూత్ మెచ్చే ఫన్నీ డైలాగ్స్ కూడా రాశాడు వెంకీ. సెకండాఫ్ లో వెంకీ రైటింగ్.. స్క్రీన్ ప్లే మీద ఇంకాస్త కసరత్తు చెయ్యాల్సింది.

## ప్రియుడు మరణంతో ఎన్నో అనుమానాలు...అవమానాలు!



బాలీవుడ్ నటి రియా చక్రవర్తి రియాలిటీ షో –ది ట్రైటర్స్– సీజన్ 2 లో పాల్గొన్న సందర్భంలో అమ్మడు గత కష్టకాలం గురించి.. తీవ్రమైన విమర్శల గురించి బహిరంగంగా మాట్లాడారు. నటుడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్ ఆత్మహత్య తర్వాత రియా జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు, సమాజం నుండి ఎదురైన నిందలు తనపై ఎంతటి తీవ్ర ప్రభావాన్ని చూపాయో గుర్తు చేసుకున్నారు. సంవత్సరాల పాటు కొనసాగిన అనుమానాలు ..విచారణల వల్ల తాను మానసిక క్షోభను అనుభవించానని రియా చక్రవర్తి వాపోయారు. రాజకీయ హోదాలోనూ సినిమా జ్ఞాపకాలు! ఈ రియాలిటీ షోలో భాగంగా హోస్ట్ కరణ్ జోహార్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తాను ఈ గేమ్‌లో –ఇన్నసెంట్– పాత్రలోనే ఉండాలని కోరుకుంటున్నట్లు రియా స్పష్టం చేశారు. –ఈ ఏడాదే నాకు క్లీన్ చిట్ లభించింది. అసలు నేను నిర్దోషినని ఈ సంవత్సరమే అందరికీ స్పష్టంగా తెలిసింది– అని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం పాటు అనుమానాల నడుమ జీవించడం చాలా కష్టంతో కూడుకున్నదని... ఇకపై ఆ అనుమానాస్పద వాతావరణంలో ఉండలేనని భావోద్వేగానికి గురయ్యారు. 2020 జూన్‌లో సుశాంత్ సింగ్ రాజ్ పుత్ మరణం తర్వాత రియా చక్రవర్తి జీవితం పూర్తిగా తలకిందులైంది. ఆ సమయంలో రియా తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను, మీడియా ముట్టడిని ఎదుర్కొన్నారు. అంతేకాదు ఈ కేసుకు సంబంధించి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ద్వారా రియా ...ఆమె సోదరుడు షోవిక్ చక్రవర్తి అరెస్ట్ అవ్వడం.. జైలు జీవితం గడపడం వంటి పరిణామాలు మానసికంగా కుంగదీశాయి. అయితే కొన్ని నెలల క్రితం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఈ కేసుకు సంబంధించి క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేయడంతో పాటు సుశాంత్ మరణానికి సంబంధించిన ఆరోపణల నుండి రియాకు పూర్తిగా క్లీన్ చిట్ లభించింది. ఈ చట్టపరమైన ఊరట తనకు ఎంతో శాంతినిచ్చిందని.. సుదీర్ఘ పోరాటం తర్వాత నిజం బయటపడిందని రియా తెలిపారు. ఆ కష్టకాలంలో తాను ఎదుర్కొన్న మానసిక సమస్యలు మరియు పీటీఎస్‌డీ గురించి గత ఇంటర్వ్యూలలో కూడా రియా ధైర్యంగా మాట్లాడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం –ది ట్రైటర్స్– సీజన్ 2 ప్రసారమవుతున్న తరుణంలో రియా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. నమ్మకం, అనుమానం, రహస్య గుర్తింపుల ఆధారంగా నడిచే ఈ రియాలిటీ గేమ్‌లో రియా భాగస్వామ్యం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. అన్ని అడ్డంకులను అధిగమించి రియా మళ్లీ వృత్తిపరమైన జీవితంలో ముందుకు సాగుతుండటాన్ని అభిమానులు ప్రశంసిస్తున్నారు.

## షారుఖ్ ఖాన్ కంటే నేనేం గొప్పకాదు!



–కెజిఎఫ్– చిత్రంతో పాన్–ఇండియా స్టార్‌గా ఎదిగిన రాకింగ్ స్టార్ యష్ అద్భుతమైన నటనతోనే కాదు. తన వ్యక్తిత్వంతోనూ కోట్ల మంది హృదయాల్లో స్థానం సంపాదించుకుంటున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో యశ్ బాక్సాఫీస్ వద్ద తన సినిమా సాధించిన విజయం తనను సీనియర్ నటుడు షారుఖ్ ఖాన్ కంటే గొప్పవానిగా పోల్చడం అన్నది అతి పెద్ద తప్పుగా భావించారు. తన సినిమా కలెక్షన్ల పరంగా బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ సినిమాను క్రాస్ చేసినా? వందల కోట్ల కలెక్షన్లు తనను షారుఖ్ ఖాన్ కంటే పెద్ద హీరోగా నిలపలేవని యశ్ ఎంతో వినమ్రంగా చెప్పారు.ా్శ్రీంశీ =ఋఃం – రాజకీయ హోదాలోనూ సినిమా జ్ఞాపకాలు! సినిమా పరిశ్రమలో బాక్సాఫీస్ రికార్డులు, కలెక్షన్ల లెక్కలు సర్వసాధారణమని అయితే ఒక నటుడి స్థాయిని కేవలం ఆ సంఖ్యల ఆధారంగా అంచనా వేయకూడదని యష్ అభిప్రాయపడ్డారు. షారుఖ్ ఖాన్ దశాబ్దాలుగా సినీ పరి శ్రమకు అందించిన సేవలు, సంపాదించుకున్న అభిమానుల ఆదరాభిమానాలు ఎంతో గొప్పవని యశ్ కొనియాడారు. ఒకే ఒక్క సినిమా భారీ విజయం సాధించినంత మాత్రాన పరిశ్రమలో ఎంతో అనుభవం ఉన్న సీనియర్ దిగ్గజాల సరసన తనను తాను సమానంగా పోల్చుకోవడం సరికాదని యశ్ పరిపక్వతను చాటి చెబుతుంది.ా్శ్రీంశీ =ఋఃం – ప్రియుడు మరణంతో ఎన్నో అనుమానాలు...అవమానాలు! యష్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో పాటు ఆయన అభిమానులను మాత్రమే కాకుండా ఇతర హీరోల ఫ్యాన్స్‌ను కూడా ఆకట్టుకుంటున్నాయి. ఎంత పెద్ద స్టార్‌డమ్ వచ్చినప్పటికీ తోటి నటుల పట్ల.. ముఖ్యంగా సీనియర్ల పట్ల యష్ చూపించిన గౌరవం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఇండస్ట్రీలో ఇలాంటి వినయం, తోటి కళాకారులను అభినందించే తత్వం నేటి తరానికి చాలా అవసరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కొత్త తరం పాన్–ఇండియా నటులు బాక్సాఫీస్ రికార్డుల గురించే కాకుండా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవడంపై దృష్టి పెట్టాలని యష్ మాటలు గుర్తు చేస్తున్నాయి. కలెక్షన్లు అనేది వ్యాపారపరమైన విజయమని, కానీ ఒక నటుడిగా ప్రేక్షకుల మదిలో నిలిచిపోవడమే అసలైన విజయమని నమ్ముతారు. భారీ విజయాలు తలకెక్కించుకోకుండా? నేల విడిచి సాము చేయని యష్ స్వభావం యశ్‌ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.ా్శ్రీంశీ =ఋఃం – ఎలిగెన్స్ అంటే ఇదే.. నేహా శర్మ స్ట్రైకింగ్ పోర్ట్రైట్ ట్రెండింగ్! ప్రస్తుతం యష్ తదుపరి భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో ..నటనలో బిజీగా ఉన్నారు. కమర్షియల్ విజయాల మాయలో పడిపోకుండా? తనదైన శైలిలో కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని పంచడానికి సిద్ధ మవుతున్నారు. ఒకవైపు హీరోగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు నిర్మాతగా పరిశ్రమ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న యశ్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగుతోంది. త్వరలోనే ఆయన నటిస్తోన్న –టాక్సిక్– ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.

## రవితేజ ఇరుముడి.. ఇది ప్లస్ అవుతుందా?



మాస్ రాజా రవితేజ, శివ నిర్వాణ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ‘ఇరుముడి’ సినిమా వచ్చే శుక్రవారం అంటే ఆగస్టు 21న థియేటర్లలోకి రాబోతోంది. సరిగ్గా అదే రోజు వరలక్ష్మీ వ్రతం పండగ కూడా ఉండటంతో ఈ రిలీజ్ డేట్ బాక్సాఫీస్ దగ్గర ఆసక్తికరంగా మారింది. సినిమా కంటెంట్ ఫ్లేవర్ కి ఈ పర్టికులర్ డేట్ కాస్త ప్లస్ అయ్యేలా కనిపించడం విశేషం. ‘ఇరుముడి’ అనే టైటిల్ వినగానే ఇందులో ఒక డివోషనల్ టచ్ ఉందనే విషయం అర్థమవుతోంది. సినిమాలో హీరో అయ్యప్ప దీక్ష తీసుకునే పోర్షన్ చాలా కీలకంగా ఉంటుందనేది ప్రమోషనల్ విజువల్స్ చూస్తే తెలుస్తోంది. అయితే కేవలం అయ్యప్ప భక్తి అంశమే కాకుండా, అది హీరో క్యారెక్టర్ లో ఒక లేయర్ మాత్రమేనని దర్శకుడు శివ నిర్వాణ స్పష్టం చేశారు. తండ్రీకూతుళ్ల ఎమోషన్, సోషల్ డ్రామా, మిస్టరీ ఎలిమెంట్స్ తో ఈ కథ సాగనుంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 21 రిలీజ్ డేట్ ని బాక్సాఫీస్ కోణంలో చూస్తే ఒక మంచి అడ్వాంటేజ్ గానే చెప్పొచ్చు. వరలక్ష్మీ వ్రతం రోజు కావడంతో పాటు వెంటనే వీకెండ్ రాబోతుండటంతో ఫ్యామిలీ ఆడియన్స్ లో సినిమాకి మంచి విజిబిలిటీ దక్కే ఛాన్స్ ఉంది. టైటిల్ లో ఉన్న డివోషనల్ టచ్, ఎమోషనల్ కంటెంట్ వల్ల కుటుంబ ప్రేక్షకులకు సినిమా త్వరగా దగ్గరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే రవితేజ సినిమాలంటే మాస్, కామెడీ, హైవోల్టేజ్ యాక్షన్ ఇమేజ్ ఎక్కువ ఉంటుంది. కానీ ‘ఇరుముడి’ మాత్రం ఆ ఇమేజ్ ని మైంటైన్ చేస్తూనే ఫ్యామిలీ ఎమోషన్, భక్తి, మిస్టరీ ఎలిమెంట్స్ ని మిక్స్ చేస్తోంది. అందుకే ఈ రిలీజ్ డేట్ సినిమా మార్కు కి సరిగ్గా సూట్ అయ్యేలా సెట్ అయిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే ఒక పండగ రోజున రావడం వల్ల ఫ్యామిలీస్ కి ఈవెంట్ లాంటి అట్మాస్ఫియర్ దొరుకుతుంది తప్ప, పండగ దినాన రిలీజ్ అయినంత మాత్రాన సినిమా రిజల్ట్ ఫిక్స్ అయిపోదు. పండగ వాతావరణం కేవలం ఓపెనింగ్స్ ని, థియేటర్ల దగ్గర ఆడియన్స్ ఫెమిలియారిటీని పెంచడానికి ఉపయోగపడుతుంది. మిగిలిన రన్ అంతా కంటెంట్ ఎలా ఉందనే దానిపైనే ఆధారపడి ఉంటుంది. ఏ సినిమాకైనా కేవలం రిలీజ్ డేట్ ఒక్కటే విజయానికి గ్యారంటీ ఇవ్వలేదు. ఫైనల్ గా థియేటర్లో కంటెంట్ ఎలా ఉంది, ఫస్ట్ డే మౌత్ టాక్ ఏ రేంజ్ లో వచ్చిందనే విషయాలే బాక్సాఫీస్ జాతకాన్ని డిసైడ్ చేస్తాయి. అయినప్పటికీ ‘ఇరుముడి’ లాంటి ఫ్యామిలీ, ఎమోషనల్ డ్రామా సినిమాకి పండగ శుక్రవారం దొరకడం అనేది స్టార్టింగ్ పుష్ కి ఒక చిన్న అడ్వాంటేజ్ అని చెప్పొచ్చు.

## థియేటర్లకు రాకముందే కోట్ల వర్షం.. జైలర్2 ఏ రేంజ్‌లో ఉందంటే!



కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న జైలర్2కు సంబంధించి వినిపిస్తున్న భారీ డిజిటల్ డీల్ వార్తలు ఇప్పుడు సౌత్ సినీ ఇండస్ట్రీలో ప్రధాన డిస్కషన్ గా మారాయి. ట్రేడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతున్న ప్రకారం ఈ సినిమా పోస్ట్ థియేట్రికల్ డిజిటల్ రైట్స్ సుమారు రూ.160 కోట్ల స్థాయిలో కుదిరినట్లు చెబుతున్నారు. అఫీషియల్ కన్ఫర్మేషన్ ఇంకా రానప్పటికీ, ఈ నెంబర్ చుట్టూ జరుగుతున్న డిస్కషన్ మాత్రం రజినీకాంత్ మార్కెట్ ఇప్పటికీ అత్యున్నత స్థాయిలో ఉందనే విషయాన్ని స్పష్టంగా చెబుతోంది. జైలర్ మొదటి భాగం బ్లాక్‌బస్టర్ సక్సెస్ ను సాధించిన తర్వాత ఈ ఫ్రాంచైజీ విలువ గణనీయంగా పెరిగింది. సాధారణంగా సీక్వెల్ సినిమాలకు ప్రేక్షకుల్లో ముందే ఉన్న బ్రాండ్ గుర్తింపు, పాత్రలపై ఉన్న అనుబంధం, మార్కెట్‌లో ఏర్పడిన విశ్వాసం కారణంగా ప్రీమియం వాల్యూ లభిస్తుంది. అదే అంశం జైలర్2 విషయంలోనూ కనిపిస్తోందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేళ ప్రచారంలో ఉన్న డీల్ వాల్యూ నిజమైతే, అది కేవలం ఓటీటీ డీల్ మాత్రమే కాకుండా, రజినీకాంత్ బ్రాండ్‌పై డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల నమ్మకానికి కూడా సూచికగా చూడవచ్చు. జైలర్ మొదటి భాగంతో పోలిస్తే సీక్వెల్‌కు మరింత వాల్యూ దక్కుతోందనే డిస్కషన్ కూడా ఇదే నేపథ్యంలో ముందుకు వచ్చింది. జైలర్ మూవీ డిజిటల్ వాల్యూతో పోలిస్తే సీక్వెల్‌కు గణనీయమైన పెరుగుదల కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి భారీ నాన్ థియేట్రికల్ డీల్స్ నిర్మాతలకు మరో కీలక ప్రయోజనాన్ని అందిస్తాయి. థియేట్రికల్ రిలీజ్‌కు ముందే బడ్జెట్‌లో గణనీయమైన భాగం రికవరీ అయ్యే అవకాశం ఉంటుంది. దీంతో భారీ నిర్మాణ వ్యయం, స్టార్ రెమ్యూనరేషన్, సాంకేతిక విభాగాలపై పెట్టుబడులు పెట్టడంలో నిర్మాతలకు ధైర్యం పెరుగుతుంది. ఇటీవల పెద్ద స్టార్ సినిమాల బడ్జెట్ నిర్మాణంలో ఓటీటీ, శాటిలైట్, ఇతర నాన్ థియేట్రికల్ హక్కులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే ఈ భారీ బిజినెస్‌తో పాటు జైలర్2పై ఒత్తిడి కూడా అంతే స్థాయిలో పెరిగింది. జైలర్1 సాధించిన సక్సెస్ ను మించాలనే అంచనాలు ఇప్పుడు జైలర్2 సినిమాపై మరింతగా కేంద్రీకృతమయ్యాయి. ఆడియన్స్ సీక్వెల్ నుంచి భారీ కథ, మరింత బలమైన యాక్షన్, మరింత ఎమోషనల్ ఇంపాక్ట్‌ను ఆశిస్తున్నారు. ఈ స్థాయి ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగినప్పుడు సినిమా కేవలం మంచి సక్సెస్ ను సాధిస్తే సరిపోదు, అంచనాలను కూడా అందుకోవాలి. అందుకే జైలర్2 ఇప్పుడు ఒక రెగ్యులర్ సీక్వెల్ కాదు. ఇది రజినీకాంత్ స్టార్ పవర్, ఫ్రాంచైజీ వాల్యూ మరియు ఓటీటీ యుగంలో పెద్ద సినిమాల ఆర్థిక సమీకరణాలను పరీక్షించే కీలక ప్రాజెక్ట్‌గా మారింది.









GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## SC Quashes Defamation Case Against Rahul Gandhi Over Savarkar Remarks



The Supreme Court on Friday quashed the criminal defamation complaint and summon issued by a trial court against Congress leader Rahul Gandhi for his remarks against Vinayak Damodar Savarkar.A bench of Justices Dipankar Datta and Sheel Nagu said the required sanction was not obtained in the matter. "Additional Solicitor General and advocate for complainant, in the affidavit filed by UP, submits there is no disclosure of sanction. In such view of the matter, the complaint and orders passed by magistrate stands quashed," the bench said.

The defamation case stems from Gandhi's comments on Savarkar made on November 17, 2022 during his Bharat Jodo Yatra at a rally in Maharashtra's Akola district. The Lucknow bench of the high court on April 4, 2025 said Gandhi can file a revision petition before the sessions court, making the high court's intervention unnecessary at this stage. The Leader of Opposition in the Lok Sabha had challenged a subordinate court's decision to summon him in the case, while contesting the ongoing proceedings against him. Advocate Nripendra Pandey filed a complaint, accusing Gandhi of intentionally insulting Savarkar during the rally. The complainant alleged Gandhi's remarks were part of a well-planned conspiracy to defame Savarkar.

## Etna Eruptions Shut Catania Airport in Sicily at Travel Peak



Sicily: Sicily's Catania airport will remain closed until early Friday due to eruptions from nearby Mount Etna that have forced hundreds of flights to be cancelled or rerouted over the past week. All arrivals and departures to the island hub will be suspended through at least 2 a.m. local time on Friday, the airport said in a notice posted late Wednesday. About 700 flights have been affected since August 7, after Europe's most active volcano began its latest flare-up. The airport has been closed for the major part of that period, interrupting travel to the popular summer destination. More than 1,00,000 passengers are estimated to have been affected. Flights have been shifted to other island hubs like Palermo, Trapani or Comiso, but Catania is the island's busiest airport. Some travelers have been forced to sleep at the airport, with others shifting to buses and trains, and rental-car shortages have sent prices skyrocketing. Ryanair Holdings Plc, the dominant carrier at Catania, said on its website that passengers should expect heavy delays, cancellations and diversions on Thursday. Wizz Air Holdings Plc and EasyJet Plc and Ita Airways are among the other carriers active at the hub in southeast Sicily.

## Putin Visits Japan-Claimed Pacific Islands, Drawing Tokyo's Protest

Moscow: Russian President Vladimir Putin on Thursday visited the Kuril Islands, a Russian-controlled Pacific island chain also claimed by Japan, for the first time, drawing protests from Tokyo. Putin visited a fish plant, a hospital and a school on Iturup, one of the chain's southernmost islands. He also briefly spoke to local residents and met with the governor of Russia's Sakhalin region, Valery Limarenko. Japan asserts territorial rights to the four southernmost islands of the chain, which it calls the Northern Territories. The Soviet Union took them from Japan in the final days of World War II, and the dispute kept the countries from signing a peace treaty formally ending their hostilities. Decades of diplomatic efforts to negotiate a settlement haven't produced any visible results. Moscow over the years has also beefed up its military presence on the Kuril Islands in moves that appeared to underscore its firm stance in the dispute.

Japanese Foreign Minister Toshimitsu Motegi said his country "strongly protests" against Putin's visit to Iturup, which Japan calls Etorofu. "The Northern Territories, including Etorofu (Iturup) Island, are Japan's inherent territory both historically and from the perspective of international law," Motegi said in a statement. Japan also protested in 2021 when Russia's Prime Minister Mikhail Mishustin visited Iturup .

Putin in recent days has visited several regions in Russia's Siberia and the Far East. Before coming to Iturup, the Russian president stopped on Sakhalin Island to attend the final part of the drills by Russia's Pacific Fleet. Speaking aboard a warship that was taking part in the naval exercises, Putin said Wednesday that the current status of the Kuril Islands "is enshrined in international documents as a reality that arose following the outcome of the World War II." "But even here, Russia was prepared to seek a solution with the goal of concluding a peace treaty with Japan," he said.

## Indians, Pakistanis See Each Other As Greatest Threat: Pew Survey

As Preferred Source A large section of Indians and Pakistanis view each other as their greatest threat, reflecting the deep-entrenched distrust between the two neighbours, a new survey has found.According to American think tank Pew Research, 54 per cent of surveyed adults in India described Pakistan as their greatest geopolitical threat, followed by China at 21 per cent. Similarly, 43 per cent of Pakistanis saw India as their greatest threat while 24 per cent each held the same views about Israel and China.

Pakistanis clearly point to China (75 per cent) as their most important ally and, to a lesser degree, to Saudi Arabia (12 per cent). About a third of Indians say Russia is their top ally (36 per cent), while 16 per cent name the US. Roughly a third of Indians did not answer the question. Despite the camaraderie between US President Donald Trump and Pakistan's army chief Asim Munir, only 15 per cent of Pakistanis hold a favourable opinion about the US. An overwhelming 90 per cent had a favourable view about China.

Pew Research found that only 12 per cent of Pakistanis had confidence in Trump to do the right thing in world affairs, while 83 per cent held similar views about China's President Xi Jinping. Indians held much more positive views of Russia (58 per cent favourable) and President Vladimir Putin (51 per cent confidence) than Pakistanis do -- 39 per cent and 32 per cent respectively. Just 23 per cent of Indians view China positively, while 25 per cent trust Xi Jinping's global leadership.



Forty-five per cent of surveyed Indians viewed the US favourably, while 39 per cent expressed more confidence in Trump. The survey among adults in four South Asian nations – India, Pakistan, Bangladesh and Sri Lanka threw up varying results. An overwhelming majority of Sri Lankans (79 per cent) express a positive view of India, compared with 42 per cent of Bangladeshis and 7 per cent of Pakistanis. Sixty-three per cent of Sri Lankans name India as their most important ally, while Bangladeshis and Pakistanis most often name India as their greatest threat. In the US, 45 per cent of Americans view India favourably, while 50 per cent view it unfavourably. As many as 50 per cent of Democrats and Democratic-leaning independents have a favourable view of India, compared with 42 per cent of Republicans and Republican leaners. Over 54 per cent of Americans surveyed say that India's global influence in recent years has stayed about the same, while 30 per cent say it is getting stronger. Another 13 per cent say India's influence has been getting weaker. ( Source : P

## 260 Days at Sea: US Sailors Reportedly Jumping Into Sea From Ship Amid Iran War

Washington DC: The Pacific-based aircraft carrier USS George Washington has begun heading toward the Middle East as reports have emerged of mental health and supply issues aboard the long-deployed USS Abraham Lincoln . The Lincoln has been supporting the U.S. war against Iran , and its deployment has included a record-setting uninterrupted time at sea of more than 260 days. Several Democratic lawmakers are pressing for accountability from the Pentagon over conditions aboard the carrier, which Defense Secretary Pete Hegseth on Thursday said were "completely misrepresented."

Extended deployments of carriers during the Iran conflict have raised concerns about the impact on service members who are away from home for long periods as well as the increasing strain on the ship and its equipment. While renewed hostilities between the U.S. and Iran have calmed in recent weeks, the Navy has reimposed a blockade on Iranian ports in the crucial Strait of Hormuz, and the Trump administration has offered no clarity on how it intends to wind down the war .

Hegseth told reporters that the U.S. can maintain the blockade "indefinitely." A new aircraft carrier is heading west from the Asia-Pacific The USS George Washington left port in Da Nang, Vietnam, last week, a Navy statement said. The carrier, along with a cruiser and a destroyer, have since been spotted crossing the Singapore Strait. A Navy official, who spoke on the condition of anonymity to detail sensitive ship details, confirmed that the Washington was in the Strait of Malacca, which links the Pacific and Indian oceans and puts the carrier on a course to head into the Indian Ocean. The Wall Street Journal reported earlier that the Washington would replace the Lincoln as one of the two aircraft carriers now stationed in the Middle East.

The move would leave the waters of the Pacific without a U.S. carrier presence for an unknown period of time. The Trump administration sees China, the dominant power in the region, as "a settled force" that only needs to be deterred from dominating the U.S. or its allies and not the top global adversary that it was under the Biden administration. The Lincoln originally deployed Nov. 21 from San Diego, and it arrived in the Middle East in January, ahead of the launch of the Iran war on Feb. 28. The Navy conceded that the conflict created a "highly contested environment where traditional supply hubs in the Middle East were disrupted by combat actions." That, in turn, led to shortages and loss of mail aboard the aircraft carrier, the Navy said in a statement.

"Leadership prioritized mission-critical supplies: first food, then hygiene items, then mail," the statement said, before assuring that sailors aboard the ship now have access to clean water and "healthy meal options." Democrats call for scrutiny, while the Pentagon defends conditions aboard the USS Abraham Lincoln Democratic lawmakers are calling for investigations, more information and greater visibility into conditions aboard the ship, which was originally set to return home in May. "The Lincoln's prolonged deployment is especially significant because it is occurring in the context of continuing military operations against Iran and the possibility that substantial US naval forces will be required in the region for an extended period," Connecticut Sen. Richard Blumenthal, a member of the Senate Armed Services Committee, wrote in a letter to Navy leadership asking for a response to several questions. Arizona Sen. Ruben Gallego, a Marine Corps veteran, said on social media that he is looking to take a bipartisan delegation on an official oversight visit to the ship and that the way sailors are being treated is "not just disgusting; it's dangerous." Hegseth told reporters during ?a visit to Panama that he wants the Lincoln's sailors home and crews rotated as quickly as possible but pushed back against reports of problems aboard. "We make sure that every ship, every crew, every captain has everything we can provide them at every single moment. Some deployments are longer than others, and ?I have more respect and gratitude for those sailors than ?anybody. What they do in those high seas in those austere ?conditions with less port calls — it's incredible." Navy leaders, including acting Secretary Hung Cao, last week held a tense town hall for families of troops aboard the USS Lincoln, at which the commanders of the Navy's air and surface forces promised to do everything they could to relieve the aircraft carrier. MS NOW reported earlier on the meeting. When reports of food shortages aboard the ship first surfaced in April, the Navy pushed back, calling those reports "false." Reports of mental health concerns and more aboard the ship Reports have since emerged that sailors on the Lincoln



are struggling with mental health concerns. The Navy said in its statement that it has "not observed an increase in suicidal ideations or attempts aboard the ship," but officials declined to provide data, citing operational security and patient privacy concerns. The Navy official said that a sailor aboard the Lincoln went overboard in early August but that the person was quickly recovered, treated by the ship's medical department and transferred off ship for follow-on care. The official would not say if it was being considered a suicide attempt. U.S. Central Command, which oversees military operations in the Middle East, pushed back on reports about poor conditions. "The Sailors and Marines of the Abraham Lincoln Carrier Strike Group remain resilient and resolved after more than 260 days at sea, 10,000 aircraft flights, and 1.5 million pounds of ordnance expended," the command said on social media. Other carriers also have had long runs that have raised concerns about morale. The USS Gerald R. Ford returned home in mid-May after an 11-month deployment , the longest since the Vietnam War, during which it supported the U.S. war with Iran and the capture of Venezuelan leader Nicolás Maduro. During its deployment, the Ford experienced a fire in a laundry space that forced the carrier to turn around and return to the Mediterranean Sea for repairs and left hundreds of sailors without places to sleep. Concerns about the demands of battle and the dangers of overextending ships and their crew predate the Iran war, with a number of mishaps on ships battling Houthi rebels in Yemen in 2024 and 2025, including the aircraft carrier USS Harry S. Truman on a longer-than-expected deployment . Some sailors have reportedly tried throwing themselves into the sea, basic supplies can run short and sanitation is going awry: life on America's giant Abraham Lincoln aircraft carrier is increasingly difficult as the Iran war drags on. The ship -- now in its ninth month of deployment -- is expected to be replaced in the Middle East by another carrier, the George Washington, in a move sure to be welcomed by the Lincoln's crew and their loved ones. But concerns about conditions on the Lincoln have prompted lawmakers to demand answers from Pentagon chief Pete Hegseth, who insists the situation has been "misrepresented." Jonathan Schroden, chief research officer at the Center for Naval Analyses, said the warship's sailors face significant challenges from their long time at sea. "Even in peacetime conditions, the quarters are cramped, the workdays are long, the food is not great, and it's difficult to get fresh air, exercise and even a decent night's sleep," Schroden said. "Add to that the stress that comes with being involved in combat operations -- in which your ship is constantly threatened -- and you can see how difficult life becomes for these sailors," he said. The Lincoln departed California in November 2025 for duty in the South China Sea and was rerouted to the Middle East before US-Israeli attacks on Iran that began in late February. Schroden noted that carrier strike groups are generally designed for six-month deployments for reasons "including sailor welfare." Going beyond that "creates all kinds of compounding problems that the Navy then has to deal with down the line." This includes increased maintenance costs and decreased readiness windows while ships are prepared to deploy again, he said. Of special concern are accounts of suicide attempts aboard the Lincoln, with the Navy Times reporting this week that two sailors tried to jump off the ship. Schroden said he had seen "reports of similar events occasionally over the past couple of decades" and that "it's rare but not unheard of, though tragic in every case."

# ప్రతి రోజూ ఉదయం మెంతి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?



ప్రతి ఒక్కరి ఇంట్లోని వంట గదిలో ఉండే పోపు గింజల్లో మెంతి గింజలు ఒకటి. ఇవి ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే వీటి గింజలను నీళ్లలో నానబెట్టి ఆ నీరు ప్రతి రోజూ ఉదయం తాగడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయంట. జుట్టు పెరుగుదలకు మెంతి నీరు చాలా మంచిది. ఎందుకంటే? మెంతుల్లో ప్రోటీన్, నికోటినిక్ వంటివి ఎక్కువ మోతాదులో ఉంటాయి. అందువలన ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేసి, జుట్టు రాలడాన్ని నివారించడానికి సహాయపడతాయి. అంతే కాకుండా జుట్టు తెల్లబడటం, చుండ్రు, దురద వంటి సమస్యలను కూడా తగ్గించగలంట. అందుకే జుట్టు సమస్యలతో బాధ పడే వారు ఈ నీరు తాగడం మంచి ఎంపిక.

మెంతి నీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. వీటిలో గెలాక్టోమన్నన్ వంటి కరిగే ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. . అందుకే డయాబెటీస్ సమస్యతో బాధపడే వారు తమ డైట్‌లో మెంతి నీరు చేర్చుకోవడం చాలా మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

అలాగే బరువు తగ్గాలి అనుకునే వారు తమ రోజును మెంతి నీటితో ప్రారంభించడం వలన సులభంగా బరువు తగ్గవచ్చునంట. ఇందులో అధిక ఫైబర్ ఉంటుంది. అందువలన ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగించడమే కాకుండా జీవక్రియ సాఫీగా సాగేలా చేసి, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను కరిగించడంలో సహాయపడుతుందంట. తద్వారా త్వరగా బరువు తగ్గ వచ్చును.

మెంతులలోని కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థకు ఒక ఏజెంట్ లాగా పనిచేస్తుంది. మెంతి నీటిని తాగడం వల్ల మీ జీర్ణక్రియ సాఫీగా సాగిపోయి, అజీర్ణం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. అందువలన ప్రతి రోజూ మెంతినీరు తీసుకోవడం వలన ఇది మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది.

మెంతి నీరు ప్రతి రోజూ తాగడం వలన ఇది మహిళలను పీరియడ్స్ నొప్పి నుంచి బయటపడేలా చేస్తుంది. హార్మోన్లను సమతుల్యం చేసి, బుుతుస్రావం సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అదే విధంగా ఇది అధికరక్తస్రావాన్ని కూడా తగ్గిస్తుంది.

# బజ్జీలు తింటే గ్యాస్ పట్టేస్తుందా..



బజ్జీలు, పకోడీలు అంటే ఇష్టపడని వారుండరు. సాయంత్రం వేళ వేడివేడి బజ్జీలు తింటుంటే ఆ మజానే వేరు. అయితే, వీటిని తిన్న తర్వాత చాలామందికి గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. నూనెలో వేయించిన పదార్థాలు, ముఖ్యంగా శనగపిండితో చేసేవి జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. ఈ సమస్యకు ఓ అద్భుతమైన చిట్కా ఉంది! బజ్జీ పిండిలో ఒక ప్రత్యేకమైన ఆకును కలిపితే, రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం రెండూ లభిస్తాయి. ఆ రహస్యం ఏంటి, ఆ ఆకు ఏమిటి, అది ఎలా పనిచేస్తుందో ఇప్పుడు చూద్దాం.

బజ్జీలు, పకోడీలు వంటి నూనెలో వేయించిన ఆహార పదార్థాలు (ఫ్రైడ్ ఫుడ్స్) చాలా రుచికరంగా ఉన్నప్పటికీ, కొందరికి గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా శనగపిండి, నూనె అధికంగా ఉండటం వల్ల జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పట్టి, గ్యాస్ ఉత్పత్తికి కారణమవుతుంది. అయితే, ఈ సమస్యను తగ్గించడానికి ఒక అద్భుతమైన ఇంటి చిట్కా ఉంది: బజ్జీ పిండిలో లిలివాము ఆకు (అజ్వైన్ లీఫ్)లిలిను కలిపి చేయడం. వాము ఆకును బజ్జీలుగా వేసుకోవడం వల్ల రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం లభిస్తాయి

**వాము ఆకు వల్ల ప్రయోజనాలు**

వాము ఆకు (దీనిని కర్రపూరవల్లి లేదా ఒమవల్లి అని కూడా పిలుస్తారు) దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి. ఇది జీర్ణ సమస్యలను తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**జీర్ణక్రియ మెరుగుదల:** వాము ఆకులో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీంతో ఆహారం త్వరగా జీర్ణమై గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి.

**కడుపు ఉబ్బరం తగ్గింపు:** ఇది కార్మినేటివ్ గుణాలను కలిగి ఉంటుంది, అంటే కడుపులో గ్యాస్ పేరుకుపోవడాన్ని నిరోధించి, ఉబ్బరాన్ని తగ్గిస్తుంది.

**యాంటీమైక్రోబయల్ గుణాలు:** వాము ఆకులో యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ లక్షణాలు కూడా ఉంటాయి, ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

**గొంతు, జలుబు ఉపశమనం:** ఇది శ్వాసకోశ సమస్యలకు కూడా మంచిది. జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి వాటికి వాము ఆకు రసం లేదా ఆకులను నేరుగా నమలడం ఉపశమనం కలిగిస్తుంది.

**బజ్జీలలో వాము ఆకు ఎలా ఉపయోగించాలి?**

నేరుగా పెద్ద వాము ఆకులను తీసుకుని, వాటిని శనగపిండి మిశ్రమంలో (ఉప్పు, కారం, కొద్దిగా బియ్యప్పిండి కలిపినది) ముంచి బజ్జీల మాదిరిగా వేసుకోవచ్చు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఇతర బజ్జీలు (ఉల్లిపాయ బజ్జీలు, మిర్చి బజ్జీలు) చేసేటప్పుడు, బజ్జీ పిండి కలిపేటప్పుడే కొన్ని వాము ఆకులను సన్నగా తరిగి గానీ, లేదా కొద్దిగా నలిపి గానీ పిండిలో కలపవచ్చు. ఇది బజ్జీలకు ఒక ప్రత్యేకమైన రుచిని ఇస్తుంది, అలాగే గ్యాస్ సమస్యను కూడా తగ్గిస్తుంది. ఇలా వాము ఆకును బజ్జీలలో చేర్చడం వల్ల నూనెలో వేయించిన ఆహారం వల్ల వచ్చే అసౌకర్యాన్ని తగ్గించుకోవచ్చు, అదే సమయంలో దాని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

# గుర్రపు డెక్కతో డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధి

**-డీఆర్డీఏ - సెర్ప్ ఆధ్వర్యంలో కరప, కాజులూరు మండల డ్వాక్రా సంఘాలు కు శిక్షణలో -జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్**





కరప (జివస్ బి వార్త) : కరప మండలం, గొర్రిపూడి పంచాయతీ కార్యాలయంలో డ్వాక్రా సంఘాలకు గుర్రపు డెక్క నుంచి వివిధ కళారూపాలు తయారీపై నెల రోజులు పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ ప్రియ మాట్లాడుతూ

కాలువలకు అడ్డంకిగా మారుతున్న గుర్రపు డెక్కను మహిళల ఆర్థిక సాధికారతకు అస్త్రంగా మలచాలని, ఆధునిక పరిజ్ఞానంతో డ్వాక్రా మహిళల శిక్షణ ఇచ్చి వారి స్వయం ఉపాధికి బాటలు వేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. శుక్రవారం కరప మండలం, గొర్రిపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ- సెర్ఫ్ ఆధ్వర్యంలో కరప, కాజులూరు మండలాల స్వయం సహాయక సంఘాల మహిళలకు గుర్రపు డెక్క ద్వారా వివిధ చేతి కళా రూపాలు, బొమ్మల తయారీపై నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్.. ట్రైనీ కలెక్టర్ ప్రియతో కలిసి పరిశీలించారు. గుర్రపు డెక్కను ఎండబెట్టి దాని ద్వారా తయారు చేసిన వివిధ కళా ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళలతో ముచ్చటించి శిక్షణలో నేర్చుకున్నాను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. కాల్వల్లో పెరిగి నీటి పారుదలకు ఆటంకంగా మారుతున్న గుర్రపు డెక్కను ఒక సంపదగా మార్చి, దాని ద్వారా వివిధ పరికరాలు, కళాకృతులు తయారు చేసి మహిళలు లబ్ది పొందేలా ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడేలా, ఆర్థికంగా స్థిరపడేలా ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. గుర్రపు డెక్క కేవలం సీజనల్ గా మాత్రమే దొరికే అవకాశం ఉన్నందున, ఇది అందుబాటులో లేని సమయాల్లోనూ మహిళలు ఉపాధి కోల్పోకుండా జ్యూట్ బ్యాగుల తయారీపై కూడా త్వరలోనే ప్రత్యేక శిక్షణను అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. వివిధ మెటీరియల్స్‌తో వస్తువులను తయారు చేయడం ద్వారా మహిళలకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ప్రత్యేక సహాయం అందించడం జరుగుతుందని, గౌరవ ముఖ్యమంత్రి చేత ప్రారంభించబడిన 'స్వయం' అనే కొత్త బ్రాండ్ ద్వారా ఈ వస్తువులను విక్రయించడానికి తగిన అవకాశం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. పెళ్లిళ్లు, శుభకార్యాల సందర్భాలలో బంధువులకు బహుమతులుగా ఇచ్చే బ్యాగులతో పాటు, గృహ అలంకరణ(హోమ్ డెకర్) వస్తువులకు మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉందని ఆయన తెలిపారు. అమెజాన్ లాంటి ఆన్‌లైన్ వెబ్‌సైట్ల ద్వారా తమ ఉత్పత్తులను విక్రయించడం ద్వారా గ్రామాల నుంచే దేశవ్యాప్తంగా పది వేలకు పైగా ప్రాంతాలకు వస్తువులను పంపిణీ చేసే అవకాశం ఉంటుందని, కేవలం వస్తువుల తయారీపైన మాత్రమే కాకుండా మార్కెటింగ్ పై కూడా దృష్టి పెడితే ఆన్‌లైన్ నమోదుతో దేశవ్యాప్తంగా అమ్మకాలు విస్తరించవచ్చున్నారు. నేల రోజులు పాటు 40 మంది డ్వాక్రా మహిళలకు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమాన్ని డీఆర్డీఏ, యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలోని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ లో ఇన్స్టిట్యూట్ (ఆర్.సెటి) ద్వారా పూర్తి సహకారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు ఒక్క అడుగు ముందుకు వేస్తే, ప్రభుత్వ యంత్రాంగం వారికి తోడుగా నిలుస్తుందని, బ్యాగుల తయారీకి అవసరమైన ఫోల్డింగ్ మెషిన్లు, ప్రెస్సింగ్ మెషిన్లు వంటి ఉపకరణాలను సబ్సిడీపై అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామం లో సమస్య పై నాయకులు పలు వినతులు అందించారు కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ జి. శ్రీనివాసరావు, డీపీఎం టీ.బాబురావు, కరప తహసీల్దార్ లక్ష్మి సరస్వతి, ఎంపీడీవో జె.శ్రీనివాసు, ఏపీఎంలు ఎన్.సత్యనారాయణ, టీ.మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా పద్మజా



పెద్దాపురం, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కాకినాడ జిల్లా నుంచి సివిల్ సప్లై డైరెక్టర్ తుమ్మల పద్మజ నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె శుక్రవారం మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ సంస్థాగత బలోపేతం కోసం పూర్తి సమయాన్ని వెచ్చించి అంకిత భావంతో పనిచేయడం జరుగుతుందన్నారు. తనపై నమ్మకం ఉంచి బిజెపి కమిటీలో రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలిగా బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ పెద్దలకి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘన చరిత్రకు అద్దంపట్టే రచన ఇది : తుమ్మల

**స్వాతంత్ర్య ఉద్యమంలో సామర్లకోట - పెద్దాపురం పుస్తక ఆవిష్కరణ**



పెద్దాపురం, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : స్వాతంత్ర్య ఉద్యమంలో సామర్లకోట – పెద్దాపురం పుస్తకాలవిష్కరణ సభ మహాత్మా గాంధీ మున్సిపల్ పార్కులో జరిగింది. పుస్తకాన్ని డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ పెద్దాపురం చరిత్రను గతంలో మనం ముందు అందించిన శివకృష్ణ ఏంతో శ్రమకు వోర్చి స్వాతంత్ర ఉద్యమ పుస్తకాన్ని ఇపుడు అందించడం చాలా సంతోషం అన్నారు. పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్ మన్ సూరిబాబు మాట్లాడుతూ నేటి తరానికి మంచి పుస్తకం అందించడం లో శివకృష్ణ చాలా కృషి చేసారని అన్నారు. ఇలాంటి పుస్తకాలు మరిన్ని రావాలని కోరుకుంటున్నామన్నారు. తెసీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, బీజేపీ అధ్యక్షులు విజయ్, వైస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కరణం భాను, జనసేన నాయకులు గున్ని, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర పోరాట యోధుల కుటుంబ సభ్యులు ముప్పన వీర్రాజు, దుర్వాసుల అనురాధ, అలకి వెంకట కృష్ణ శాస్త్రి, అతిలి గోపాల కృష్ణమాచారి, సాహితీ స్రవంతి గౌరవ అధ్యక్షులు చల్లా విశ్వనాథం, కార్యదర్శి కొత్త శివ, పూడి శ్రీనివాస్, సలాది సాయి సత్యనారాయణ, మన పెద్దాపురం గ్రూప్ అడ్మిన్ నరేష్ పెదిరెడ్డి, ప్రజానాట్యమండలి నాయకులు సాహితీ మిత్రులు పాల్గొన్నారు.

# ఎస్సీ సంక్షేమ పథకాలను తక్షణం పునరుద్ధరించాలని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ

కాకినాడ, (జివస్ బి వార్త ) : 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రద్దు చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలను తక్షణం పునరుద్ధరించాలని డా. పిట్టా వరప్రసాద్ రాష్ట్ర అధ్యక్షులు రిపబ్లికన్ పార్టీ నుండి లేఖ రాసారు. గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,

విషయం: 2019--2024 మధ్య గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రద్దు/నిలిపివేయబడిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలన్నింటినీ తక్షణం పునరుద్ధరించి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి.

గౌరవనీయ ముఖ్యమంత్రి కి నమస్కారం.

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ తరుణంలో, ఆంధ్రప్రదేశ్‌లోని పేద దళిత, గిరిజన కుటుంబాల తరపున ఈ బహిరంగ లేఖను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 2019--2024 మధ్య అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో ఎస్సీ, ఎస్టీ, పేద విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలు, పారిశ్రామికవేత్తలు మరియు అణగారిన వర్గాల ఆర్థిక, విద్యా అభివృద్ధికి ఉపయోగపడుతున్న అనేక సంక్షేమ పథకాలు రద్దు చేయబడ్డాయని లేదా నిలిపివేయబడ్డాయని ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో తీవ్ర ఆవేదన ఉంది. ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న మీరు, తెలుగుదేశం పార్టీ తరపున ప్రజలకు అనేక హామీలు ఇచ్చారు. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరిస్తామని ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఎస్సీ, ఎస్టీ మరియు పేద వర్గాల ప్రజలు మీ కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటుతున్నప్పటికీ, గత ప్రభుత్వం రద్దు చేసిన/నిలిపివేసిన అనేక ఎస్సీ సంక్షేమ పథకాలు నేటికీ పూర్తిస్థాయిలో పునరుద్ధరించబడలేదు. ఇది కేవలం ఒక రాజకీయ హామీ అమలు కాకపోవడం కాదు. వేలాది మంది పేద విద్యార్థులు, నిరుద్యోగ యువత, దళిత కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన అంశం.

ముఖ్యమంత్రి గారూ -- మీ హామీని నిలబెట్టుకోండి

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయడం ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనం. అందువల్ల మీరు గతంలో ఇచ్చిన హామీ మేరకు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 2019--2024 మధ్య రద్దు/నిలిపివేయబడిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలన్నింటినీ గుర్తించి, వాటిని తక్షణం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాము.

ముఖ్యంగా పునరుద్ధరించాల్సిన పథకాలు

1. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం. 2. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం. 3. AP స్టడీ సర్కిల్స్. 4. SC/ST విద్యార్థులకు ఉన్నత విద్య, PG విద్య కోసం అందించే స్కాలర్‌షిప్‌లు. 5. భూమి కొనుగోలు పథకం. 6. బుక్ బ్యాంక్ పథకం. 7. కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం. 8. SC/ST యువతకు స్వయం ఉపాధి, పారిశ్రామిక రుణాలు, సబ్సిడీ పథకాలు. 9. SC కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయ పథకాలు. 10. NSFDC--NSKFDC రుణ పథకాలు. 11. SC/ST విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం కాంపిటీటివ్ పరీక్షల కోచింగ్ మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు. 12. గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులకు అందాల్సిన ప్రత్యేక సదుపాయాలు. 13. SC/ST యువ పారిశ్రామికవేత్తలకు రుణాలు, సబ్సిడీలు. 14. SC/ST కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు. 15. SC Sub-Plan నిధులను పూర్తిస్థాయిలో వినియోగించే విధానం. 16. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, యువతకు సంబంధించిన ఇతర విద్యా, ఉపాధి, ఆర్థిక సాధికారత పథకాలన్నింటినీ పునరుద్ధరించాలి.

మాట నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

ముఖ్యమంత్రి గారూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు కేవలం ఎన్నికల ప్రచారంలో చెప్పే మాటలు కావు. అవి ప్రజలతో చేసుకున్న రాజకీయ మరియు నైతిక ఒప్పందం. 2019--2024 మధ్య రద్దు చేసిన పథకాలను పునరుద్ధరిస్తామని మీరు ఇచ్చిన హామీని నమ్మి ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు మీ ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. అందువల్ల ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ వర్గాల ప్రజలకు మీరు ఒక స్పష్టమైన సందేశం ఇవ్వాలి. "గత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తాం" అని మీరు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి.

మా ప్రధాన డిమాండ్లు

1. 2019--2024 మధ్య రద్దు/నిలిపివేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలపై ప్రభుత్వం సమగ్ర జాబితాను విడుదల చేయాలి. 2. రద్దు చేసిన ప్రతి పథకాన్ని సమీక్షించి, సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించాలి. 3. పునరుద్ధరించిన పథకాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. 4. SC Sub-Plan నిధులను దారి మళ్లించకుండా, ఎస్సీ జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఖర్చు చేయాలి. 5. గతంలో పథకాలు నిలిచిపోవడం వల్ల నష్టపోయిన అర్హులైన విద్యార్థులు, యువత, పేద కుటుంబాలను గుర్తించి వారికి న్యాయం చేయాలి. 6. సంక్షేమ పథకాల అమలుకు కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించాలి. 7. ముఖ్యమంత్రి స్వయంగా ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు పథకాల పునరుద్ధరణపై శ్వేతపత్రం విడుదల చేయాలి.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒక ప్రశ్న దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్నా, ఒక పేద దళిత విద్యార్థి ఉన్నత విద్య కోసం ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడాల్సి వస్తే, ఒక దళిత యువకుడు స్వయం ఉపాధి కోసం రుణం కోసం తిరగాల్సి వస్తే, ఒక పేద దళిత కుటుంబం భూమి కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సి వస్తే -- ఆ కుటుంబానికి స్వాతంత్ర్యం యొక్క నిజమైన ఫలితం ఎప్పుడు అందుతుంది? సామాజిక న్యాయం అంటే కేవలం ప్రసంగాల్లో చెప్పే మాట కాదు. విద్యలో అవకాశం, ఉపాధిలో అవకాశం, ఆర్థికంగా ఎదగడానికి అవకాశం, గౌరవంగా జీవించే అవకాశం కల్పించడమే నిజమైన సామాజిక న్యాయం. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మీరు గతంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2019--2024 మధ్య రద్దు చేసిన/నిలిపివేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలన్నింటినీ తక్షణం పునరుద్ధరించాలని కోరుతున్నాను. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇది ఎస్సీ, ఎస్టీ మరియు పేద వర్గాల ప్రజలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన నిజమైన స్వాతంత్ర్య కానుకగా నిలవాలి. "హామీ ఇచ్చారు -- ప్రజలు నమ్మారు -- ఇప్పుడు హామీని అమలు చేయాలి."

# కాకినాడ రూరల్‌లో మిన్నంటిన దేశభక్తి...

**ఎమ్మెల్యే పంతం నానాజీ గారి ఆధ్వర్యంలో ఘనంగా సాగిన 'హర్ ఘర్ తిరంగా' భారీ బైక్ ర్యాలీ!**



కాకినాడ, (జివస్ బి వార్త ) : 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, పీఎం శ్రీ నరేంద్ర మోదీ, సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 'హర్ ఘర్ తిరంగా' భారీ బైక్ ర్యాలీని అత్యంత వైభవంగా నిర్వహించారు. సర్పవరం జంక్షన్ నుండి జగన్నాథపురం వంతెన వరకు సాగిన ఈ ర్యాలీలో ఒకే బైక్ పై ప్రజా ప్రతినిధుల ఐక్యత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ బైక్ నడుపుతుండగా ఎమ్మెల్యే పంతం నానాజీ చేతిలో గర్వంగా మువ్వన్నెల జెండాను పట్టుకుని శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. వందేమాతరం, భారత్ మాతాకి జై అని నినాదాలు ఇస్తూ శ్రేణులను ఉత్సాహపరుస్తూ సాగిన వీరి ప్రయాణం ప్రజల హృదయాలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్రంలోని బీజేపీ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలు సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా శరవేగంగా ముందుకు తీసుకువెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామ స్వామి (బాబు) , చిక్కాల రామచంద్ర రావు , సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్ , కూడా చైర్మన్ తలాటం సత్య , పెంకే శ్రీనివాస్ బాబా , రాంబాల వెంకటేశ్వర రావు , పితాని లీల, కడలి ఈశ్వరి, శిరంగు శ్రీనివాస్, కొల్లబత్తుల అప్పారావు, వల్లూరి రాజా కూటమి శ్రేణులు, కార్యకర్తలు, వీర మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎండపల్లి దుర్గా దేవి ఆలయంలో చోరీ

యు కొత్తపల్లి ఆగస్టు 14(జి ఎస్ బి వార్త )కొత్తపల్లి మండలం ఎండపల్లిలో ఉన్న దుర్గా దేవి ఆలయంలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగిందని ఎండపల్లి మాజీ సర్పంచ్ స్వామిరెడ్డి అప్పలరాజు తెలియచేసారు ఎండపల్లిలో స్వామిరెడ్డి అప్పలరాజు నిర్మిచిన ఆలయంలో హుండీ ఆదాయం ఏడాదికి ఒకసారే లెక్కిస్తారు సుమారు లక్ష పై చిలుకు వుండే హుండీ చోరీకి గురయింది. గుర్తుతెలియని ఆగంతకుడు ఆలయంలోనికి ప్రవేశించి హుండీ దొంగిలించిన విషయం సీసీ కెమెరాలులో నమోదయిందని దీనిపై కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలియజేశారు జ్యోతుల శివగంగా చక్రఅబ్బాయి, మచ్చ శ్రీనివాస్, వీరభద్రరావు, తదితరులు పోలీస్ స్టేషన్ కు వెళ్లిఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు

# కరపలో ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శన రెండో వారం 43 అర్జీలు

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర ప్రసాద్**



కరప,ఆగస్టు 14:(జిఎస్ బి వార్త) ఒక నెల –ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద అందిన అర్జీలను అత్యంత పగడ్బందీగా ప్రత్యేక దృష్టితో పరిష్కారంచాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం స్థాయిలో కరప మండలం చంద్రన్న సమావేశ మందిరంలో నిర్వహించిన వరుసగా రెండో వారం 'ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి పి. వాసుదేవ రావు ఇతర అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి నెలా ఒక నియోజకవర్గం చొప్పున నాలుగు సార్లు శుక్రవారం ఆ నియోజకవర్గంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రెండో వారం కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఒక నెల –ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించామన్నారు. గత వారంలో అందిన అర్జీల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అత్యంత పకడ్బందీగా పరిష్కరించాలన్నారు. గత వారంలో అందిన అర్జీలు,ఈ వారం అందిన వాటికి పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రజా సమస్యలకు పూర్తి పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో దాదాపు 43 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఇవన్నీ కూడా ప్రధానంగా భూవివాదాలు, రీసర్వేలో గతంలో జరిగిన సమస్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు,రోడ్డు, త్రాగునీరు. వీటిని అన్నిటిపై అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి, అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులు తెలుసుకొని ప్రజలకు అనుకూలంగా సమస్యను పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కరప తహసీల్దార్ లక్ష్మి సరస్వతి ఎంపీడీవో జె.శ్రీనివాసు,ఎం ఈ ఓ కే కృష్ణ వేణి,నియోజక వర్గ,డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.20 లక్షల చోరీ కేసులో నిందితుడికి 7 నెలల సాధారణ జైలు



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్, ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ట్రయల్ కేసుల్లో శిక్షలు పడేటట్టు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా కాకినాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన జతీ.చీశీ. 455/2025, దీచీూ సెక్షన్లు 331(1), 305(a) కేసులో కాకినాడ మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి డి. శ్రీదేవి ఈరోజు తీర్పు వెలువరించారు. కేసులో నిందితుడు కాకర లోవరాజు (34), తండ్రి: అప్పారావు, సూర్యనారాయణపురం, కాకినాడను దోషిగా నిర్ధారించి 7 నెలల సాధారణ జైలు శిక్ష విధించారు. 22.12.2025 రాత్రి 10.30 గంటల నుంచి 23.12.2025 ఉదయం 9.00 గంటల మధ్య కాకినాడ గంజాం వారి వీధిలోని అన్నపూర్ణ మార్కెటింగ్ దుకాణం షట్టర్, తాళాలు పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు దుకాణంలో ఉంచిన సుమారు రూ.20 లక్షల నగదును చోరీ చేశారు. దుకాణ యజమాని హితేష్ రాజ్ పురోహిత్ (32) ఫిర్యాదు మేరకు 23.12.2025న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు ట్రయల్‌ను వన్‌టౌన్ సి.ఐ. శ్రీ ఎం. నాగదుర్గారావు పర్యవేక్షించగా, ప్రభుత్వ తరపున ఏపీపీ కె. సుధారాణి వాదనలు వినిపించారు. కేసు విజయవంతంగా పరిష్కారం కావడంలో కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపిఎస్ గారు మరియు కాకినాడ ఇంచార్జి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మరియు కాకినాడ అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ గారి పర్యవేక్షణ కీలకంగా నిలిచింది. ట్రయల్‌కు సహకరించిన కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎన్. సత్యనారాయణ, కాకినాడ వన్‌టౌన్ సి.ఐ. ఎం నాగ దుర్గారావు లను ఎస్పీ అభినందించారు.

# జాతి సమైక్యత, దేశభక్తి స్ఫూర్తిని చాటేందుకు తిరంగా ర్యాలీలో

**ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతి సమైక్యత, దేశభక్తి స్ఫూర్తిని చాటేందుకు కాకినాడలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్ నుంచి భానుగుడి మసీద్ సెంటర్, జగన్నాథపురం, సినిమా రోడ్ మీదుగా భానుగుడి వరకు సాగిన ఈ బైక్ ర్యాలీలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొని జాతీయ జెండాతో దేశభక్తి సందేశాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, కౌడా చైర్మన్ తలాటం సత్యతో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే ప్రజా దర్బార్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయం, జగన్నాథపురం నందు శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే ప్రజా దర్బార్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందేలా అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయంతో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సకాలంలో పరిష్కారం చూపుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




# జిల్లా సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ**



కాకినాడ ఆగస్టు 14(జిఎస్ బి వార్త): ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పురపాలక, అర్బన్ డెవలప్మెంట్, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కీలక సమావేశంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల ఉన్నతా ధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి నారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో కలిసి జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో మినిట్స్ పై తీసుకున్న చర్యలపై ఎమ్మెల్యేలతో చర్చించారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రసంగిస్తూ... ముద్రా రుణాలు తదితర రుణాల కల్పనపై బ్యాంకర్లతో రుణ మేళా ఏర్పాటు చేయాలని కమిటీ సూచించారు. జగ్గంపేట శాసన సభ్యులు మరియు తితిదే పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రసంగిస్తూ.... పోలవరం ఎడమ కాలువ వెంబడి ఖాళీగా ఉన్న వరద కరకట్ట స్థలాలను ఇళ్ల స్థలాలకు కేటాయిం చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనివల్ల ప్రభుత్వానికి భూసేకరణకు సంబంధించిన నిధులు ఆదా అవుతాయని సూచించారు. జగ్గంపేట సిహెచ్ లో జాతీయ రహదారి ప్రమాదాల నేపథ్యం లో ఎముకల వైద్య నిపుణులను నియమించాలని కోరారు. వివిధ చోట్ల ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలనులబ్ధిదారులకు అందించాలనిసూచించారు. గతంలో ప్రభుత్వం మంజూరు చేసి నిలిచిపోయిన గృహాలను దశలవారీగా నిధులు కేటాయించి పూర్తి చేసి లబ్ధిదారుల విశ్వాసాన్ని చూడగొనాలని కోరారు.. అదేవిధంగా ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేం దుకు పూర్వపు సాంప్రదా య చెరువులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను గోదావరి నీటితో నింపాలని పీఎం సూర్య ఘర్ ద్వారా సబ్సిడీలు ఉ ధారంగా పెంచి ప్రోత్సహించాలని మంత్రివర్య లను కోరారు. ప్రతి సిహెచ్ సి పరిధిలో వెండిలేటర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా వైద్య సేవలు అందించేందుకు అవసరమైన టెక్నీషియన్లు నియామకం చేపట్టాలని కోరారు.. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... టైడ్కో ఇండ్ల కొరకు గతంలో డిపాజిట్ చేసిన లబ్ధిదారుల కు డబ్బులు తిరిగి చెల్లించి నందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలిపారు. రెండు అన్న క్యాంటీన్లు మంజూరు చేయాలని, మురుగు కాలువల పూడిక తీత పనులు చేపట్టడంతో పాటు టిడ్కో గృహాల నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రివర్యులను కోరారు. కాకినాడలో (చొల్లంగి) లబ్ధిదారులకు మంజూరు చేసిన స్థలాలలో ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నీటి సరఫరా, రోడ్లు ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తే లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకొనినివాసముండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు

కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ... కాకినాడ రూరల్ మండలం లో అసంపూర్తి గా ఉన్న త్రాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఎద్దడి సమస్యలు తలెత్త కుండా చూడాలని కాలం చెల్లిన పైపులైన్లను తొలగించి పునరుద్ధరిం చాలని అలాగే దోమల బెడద కూడా ఎక్కువగా కలదన్నారు రూరల్ మండలం చెత్తాచెదారాలను ప్రాసెసింగ్ చేసేందుకు తలపెట్టిన ప్రాజెక్టును త్వరగా నెలకొల్పాలని మంత్రి వర్యులకు కోరారు. – పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మ కాయల చినరాజప్ప మాట్లాడుతూ ... ప్రజలకు అందించే వైద్య సేవలను మెరుగు పరచాలని ఇటీవల కామెర్లు వ్యాధి వ్యాప్తి చెంది ప్రజలు భయాందోళనలకు గురికాబడ్డారని వ్యాధులు నియంత్రణపై వెంటిలేటర్లు ఆధునిక లాభం వంటి ఏర్పాట్లు తో సహా ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరించాలన్నారు. జిల్లాలో ఏపీఐఐసీ కింద పరిశ్రమల పరిశ్రమల స్థాపన కొరకు కేటాయించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరారు గతంలో ఇల్లు కట్టగా మిగిలిన ప్లాట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్న కోరారు. మంజూరైన హార్బర్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. టిడ్కో గృహాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గం లో విద్యుత్ లైన్లు మార్పు, సమస్యలను పరిష్కరించాలని మంత్రి వర్యులను శాసనసభ్యులు కోరారు... అదేవిధంగా పంటల భీమా గడువును పెంచాలని ఎమ్మెల్యేలు ముక్త కంఠంతో కోరారు. ఈ అంశాలపై మంత్రి నారాయణ స్పందించి ప్రసంగిస్తూ.. ముఖ్య మంత్రివర్యులుతో సంప్రదించి పంటల భీమా గడువును పెంచేందుకు ప్రయత్నిస్తామన్నారు. దశలవారీగా నిధులు సమ కూర్చుంటూ సమస్యలను పరిష్క రించేందుకు చర్యలు చేపడతామన్నారు.

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వ్యవసాయ, జలవనరుల శాఖ పూర్తి సమన్వయాన్ని వహించి పంటలను కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన, జలవ నరులు, గ్రామీణ నీటి సరఫరా–పారిశుధ్యం, వైద్య ఆరోగ్యం మరియు మత్స్య శాఖల పురోగతి పై ప్రత్యేక సమీక్ష జరిపారు. జిల్లాలో జరుగు తున్న అభివృద్ధి మరియు మౌలిక వసతుల రహదారులు, తాగునీరు మొదలైన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని, నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. పింఛన్లు వివిధ సంక్షేమ పథకాలు, గృహ నిర్మాణం,ఆరోగ్య భద్రత తదితర పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా నిరంతరం క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు, పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే వినతులు, సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి,సమయపాలనతో నాణ్యమైన పరిష్కారం చూపాలని తేల్చిచెప్పా రు. జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అధికార యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటు లో ఉంటూ బాధ్యతా యుతంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి పి.నారా యణ అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనే దిశగా ఏలేరు ఆయకట్టుకు విడతల వారీగా సాగునీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. శాసనసభ్యులు సూచించిన త్రాగు,సాగు నీటి ఎద్దడి సమస్యలను నివారించేందుకు పక్కా ప్రణాళికతో కార్యాచరణ చేపట్టామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా పెండింగ్ పనులను పూర్తి చేసి పుష్కలంగా త్రాగునీరు సరఫరా చేస్తామన్నా రు. పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాలు అర్హులైన వారికి ఇచ్చేందుకు కమిటీని నియమించి క్షేత్రస్థాయిలో విచారణ చేయనున్నట్లు తెలిపారు. వి బి జి రామ్ జి ద్వారా పిఠాపురంనియోజక వర్గంలో పుంత రోడ్లు ఏర్పాటు కు చర్యలు చేపడతామన్నారు. కరెంటు డ్రైనేజీ సమస్యలు త్రాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏపీఐఐసీ కింద పరిశ్రమల స్థాపన కొరకు కేటాయించిన భూముల్లో పరిశ్రమలు స్థాపించని మూడు సంవత్సరాలు పైబడిన వారికి నోటీసులు ఇవ్వాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించి అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. జి జి హెచ్ లో కార్డియాలజిస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి ఆర్ సి లో ప్రస్తావించిన అంశాలపై సంబంధిత శాఖల వారీగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ యనమల దివ్య, ఎమ్మెల్సీ పేరాభక్తుల రాజశేఖరశీ, మాజీ ఎమ్మెల్యే పి. దొరబాబు డి సి సి బి చైర్మన్ తుమ్మల రామ స్వామి, ఆర్డీవోలు జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేస్ట్-టు-ఎనర్జీ' ప్లాంట్ గోదావరి పుష్కరాల నాటికి పూర్తి

**పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయం వేస్ట్-టు-ఎనర్జీ, ప్రాసెసింగ్ ప్లాంట్లతో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన**

**రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డెవలప్మెంట్ శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ.**





పెద్దాపురం, ఆగస్టు 14: (జిఎస్ బి వార్త) : రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీ మరియు పంచాయతీ పరిధిలోని ఇళ్లు, వ్యాపార సంస్థలు, పాఠశాలల నుంచి సేకరించే వ్యర్థాలను ఎప్పటికప్పుడు సురక్షితంగా తరలించి ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దాపురం మండలం ఆనూరు గ్రామం లో నిర్మాణ దశలో ఉన్న అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేశీధిర ప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం,జగ్గంపేట, కాకినాడ సిటీ శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించి పనుల ప్రగతిని సంబంధిత నిర్మాణ సంస్థ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సేకరించే పది వేల టన్నుల చెత్తను పునర్వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేసే దిశగా 9 బృహత్తర వేస్ట్–టు–ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగ వంతం చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, ప్రత్యేక విజన్‌కు అనుగుణంగా 2014–19 కాలంలోనే టోక్యో, సింగపూర్, మలేషియా, రష్యాల్లో అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారమైన 'వేస్ట్–టు–ఎనర్జీ' సాంకేతికతకు శ్రీకారం చుట్టామనన్నారు. రాష్ట్రంలో రోజువారీ వచ్చే వ్యర్థాలను (7 వేల టన్నులు మున్సిపాలిటీలు, వేల టన్నులు పంచాయతీలు) విద్యుత్ ఉత్పత్తి గా మార్చేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే అందు బాటులోఉన్నవిశాఖపట్నం, గుంటూరు ప్లాంట్లతో పాటు కడప, కర్నూలు, తిరుపతి, నెల్లూరు, విజయనగరం, కాకినాడ జిల్లా (పెద్దాపురం) ప్రాంతాల్లో ఆరు నూతన ప్లాంట్లను, అలాగే భీమవరం–నరసాపురం ప్రాంతంలో మరొక ప్లాంట్‌తో కలిపి మొత్తం 9 ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను వేగంగా నిర్మిస్తున్నామని వివరించారు. భూగర్భ జలాలు కలుషితం కాకుండా నివారించేందుకు గతంలో నిలిచిపోయిన 153 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నామని,రాబోయే రెండు సంవత్సరాల్లో ఈ ప్రధాన ప్లాంట్లు పూర్తయ్యేంతవరకు నూతనంగా సేకరించే చెత్త పేరుకుపోకుండా 107 తాత్కాలిక ప్రాసెసింగ్ ప్లాంట్ల ద్వారా చెత్తను వర్గీకరించి రీసైక్లింగ్, సేంద్రీయ ఎరువుల తయారీ చేపడుతున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా కాకినాడ ప్రాంత ప్లాంట్‌ను రాబోయే గోదావరి పుష్కరాల లోపే ప్రారంభించి,రాబోయే రెండేళ్ల లో రాష్ట్రంలో చెత్త సమస్యకు,కాలువల నీటి కాలుష్యానికి వంద శాతం శాశ్వత పరిష్కారం చూపి స్వర్ణాంధ్రప్రదేశ్‌ను ఆదర్శం గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు మాట్లాడుతూ... స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా రాష్ట్రంలో చెత్త రహిత,పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్వర్ణాంధ్రప్రదేశ్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంతో రాష్ట్రంలో ఎక్కడా చెత్త కనిపించకూడదనే దూరదృష్టితో 2014లోనే విదేశాల తరహాలో వేస్ట్–టు–ఎనర్జీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని, గుంటూరు, విశాఖపట్నం మరియు కాకినాడ వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత కొంతకాలం ఈ ప్రాజెక్టులు నెమ్మదించినప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా రోజుకు సేకరించే 1,200 టన్నుల వ్యర్థాలను ఒకే చోటకు చేర్చి విద్యుత్ ఉత్పత్తి చేసే పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టును అత్యంత వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. గుంటూరు, విశాఖపట్నంలో జిందాల్ కంపెనీ ఆధ్వర్యం లో ఇటువంటి ప్లాంట్లు విజయవంతంగా నడుస్తున్న తరహాలోనే, మన జిల్లాలో కూడా మంత్రి నారాయణ గారి పర్యవేక్షణ లో ఈ ప్లాంట్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, రాబోయే గోదావరి పుష్కరాల నాటికి దీనిని ప్రారంభించేందుకు పనులు పూర్తి చేస్తున్నారని వివరించారు.గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి డబ్బాలు ఇచ్చి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసేలా ప్రజల్లో చైతన్యం తెచ్చి, సేకరించిన చెత్త పర్వతాల్లా పేరుకుపోకుండా ఉండేందుకు ఈ వేస్ట్–టు–ఎనర్జీ ప్లాంట్ శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు. ప్రతి క్షణం పర్యవేక్షిస్తూ ఈ ప్రాజెక్టును వేగవంతం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి ప్రజలందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జావెలిన్ త్రో పోటీలో ప్రథమ స్థానాన్ని సాధించి గోల్డ్ మెడల్

**అమరావతి ఛాంపియన్‌షిప్‌కు వేళంగి మెర్లాస్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక**

కరప,వేళంగి, ఆగస్టు 14: (జిఎస్ బి వార్త) కాకినాడ డీఎస్సీ గ్రౌండ్‌లో ఈ నెల 13న నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ అథ్లెటిక్స్ పోటీల్లో మెర్లాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దాసరి ప్రవీణ్ జోష్ ప్రతిభ కనబరిచాడు. అండర్–17 బాలుర విభాగంలో జావెలిన్ త్రో పోటీలో అత్యధిక దూరం విసిరి ప్రథమ స్థానాన్ని సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాకుర్తి త్రిమూర్తులు మాట్లాడుతూ, ప్రవీణ్ జోష్ ప్రతిభ పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని తెలిపారు. విద్యార్థి ఈ నెల 24, 25 తేదీల్లో తిరుపతిలో జరగనున్న అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఆర్. త్రిమూర్తులు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు కంకణాల శ్రీనివాసరావు, గుబ్బల వేణుగోపాలరావు, ప్రధానోపాధ్యాయులు రాకుర్తి త్రిమూర్తులు, శ్రీ మెర్ల వీరయ్య చౌదరి, డాక్టర్ బొండా వెంకన్నరావు, ఎస్ఎంసీ చైర్మన్, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వేళంగి గ్రాడ్యుయేట్స్ యూత్ (ఎ౯) సభ్యులు విద్యార్థిని అభినందించారు. తిరుపతిలో జరగనున్న తదుపరి పోటీల్లో కూడా ప్రవీణ్ జోష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.



# గోదావరి పుష్కరాల నాటికి “వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్” పూర్తి

పెద్దాపురం, ఆగస్టు 14, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లాలోని పెద్దాపురం మండలం ఆనూరులో నిర్మాణంలో ఉన్న అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు తదితరులతో కలిసి ప్లాంట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రాష్ట్రంలో ప్రతిరోజూ సేకరించే వ్యర్థాలను విద్యుత్‌గా మార్చేందుకు 9 భారీ వేస్ట్–టు–ఎనర్జీ ప్లాంట్లను వేగంగా నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. కాకినాడ ప్రాంతంలో రోజుకు సుమారు 1,200 టన్నుల వ్యర్థాలను ప్రాసెస్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్లాంట్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చెత్తను వర్గీకరించి రీసైక్లింగ్, సేంద్రీయ ఎరువుల తయారీ చేపడుతూ, భూగర్భ జలాల కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ ప్లాంట్ దోహద పడుతుందని, ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి సహకరించాలని కోరారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.